R.No.M 3152. Estd. 1930.

జమీన్ రైతు

THE ZAMIN RYOT

A TELUGU NATIONAL KISAN WEEKLY, NELLORE. (S. I.)

సంపుటం 16 సంచిక 37	శుక్రవారం - 7—9—45 - నెల్లూరు.	వెల 0—1—6.

జగత్కథ:

ఇంగ్లాండుమీద 'పిడుగు' పడింది

బ్రిటిండాంబునపై జపాన్ కోపిస్తే, అరువు-కవు ఒడంబడి పిడుగుబడి ఇంగ్లాండు తల్లడిల్లింది. వెంటనే అట్లీ అమెరికా అధ్యక్షుని ఫోనులో పలకరించి ఇట్లుమొర్లెట్టె: 'లా షలీపిస్తినవి. అస్త్రత్రాణ పరాయణా. రక్షించవా మా సేవకు. శక్తికి ఫలిత మిదేనా? పొందగనేలయ్య ఇంతవిషమబుద్ధి కావవే వరదా సంరక్షింపు భద్రాత్మకా!' అంతట. అరువు-కవులఒడ్డు భాయమేగాని-డాలర్ ఋణం కొంతకాలం లభ్యంకాగల వరమిచ్చి అమెరికా అధ్యక్షుడు అంతర్హితుడయ్యె (ఫోనుమేజాపైపడెను. బంగుమనెను)

అరువు-కవులపద్ధతి ఇంగ్లాండుకేగాక అందరికీ రద్దయిపోయింది. మనగతి ఎట్లా? అరువు-కవుల క్రింద మనకు 462 కోట్లరూపాయల యుద్ధసరఫరా అందినవి. ఇందువల్ల వాటిని ఉత్పత్తించే ఒత్తిడి తగ్గింది. అదిమినహా పారిశ్రామికంగా మనకు ఏ లాభమూ కలగలేదు. యుద్ధసంభారాలకు ఇతరంగా 138 కోట్లరూపాయలు అరువుకవులసప్లయి జరిగింది. మనం దానికి బదులుగా నెలకు 3 కోట్లవంతున 51 నెలలకు—1941 మార్చి నుండి 1945 జూన్ వరకు 153 కోట్లరూపాయల విలువగల సప్లయిలు, సేవలు అమెరికాకు అందించినాము.

పైచెప్పిన 138 కోట్ల రూపాయల సప్లయి మనం కొత్త పరిశ్రమలు స్థాపించడానికి తోడ్పడలేదు మునుపుండిన పరిశ్రమల ఉత్పత్తినే మరింత అరికంకజేసినాము. ఈ సప్లయిలు మనకు రాకముందు అమెరికా నియమించిన గ్రాడీమిషన్ ఈదేశంలో పర్యటించి, పరిశీలించి, మరమ్మత్ కార్ఖానాలు మాత్రమే ఇండియాలో నెలకొల్పవచ్చునని సిఫారసుచేశారు. చెడిపోయిన మర భాగాలకు బదులు కొత్తవి వేయమన్నారు. మనకు అందిన సప్లయిల వివరం: సబ్బులు, తలకురాసుకునే వాసనమూనె.... లారీలు. మోటార్లు, మోటార్‌కార్ల భాగములు.

ఇకమీద మనం అమెరికాతో వ్యాపారంసాగించే మార్గం? సామ్రాజ్యపు డాలరు నిధిలోనుండి ఈ సంవత్సరానికి మనకు 2 కోట్ల డాలర్లు కేటాయింపైనవి. వచ్చేసంవత్సరం ఈ కేటాయింపు మొత్తాన్ని గూర్చి పునర్విచారణచేస్తారు. ఇప్పుడిక, అరువు కవులు పద్ధతిపోవడంతో, బ్రిటన్‌పై ఒత్తిడి ఎక్కువైనందున, సామ్రాజ్యపుడాలరు నిధిపై బ్రిటిష్‌ఆక్రమణ ఎక్కువ కావచ్చును.

అందువల్ల లండన్‌లోని మన స్టర్లింగ్ నిల్వలవాకీని బ్రిటన్ పరిష్కారించేస్తే తప్ప మనకు ముక్తిలేదు. మనమిక నేరుగా అమెరికాతో వ్యాపారం సాగించుకోవలెను. మనము డాలర్‌ఋణం కోరవలసివస్తుంది. ఇదివరకు మొత్తంగామనకు అమెరికాఅందించినసప్లయిలకన్న మనం అందించేసప్లయిలు, సేవలు ఎక్కువగావుండి, వీటిలో మనకే అమెరికా కొంత బాకీగా వుంటుందనుకోడానికి వీలులేదు. అటువంటి సందర్భంలో మనతోవ్యాపారం సాగించే అమెరికా మన ఆసామీతనమెంత? అని నిర్ణయించుకోవలె గదా! వుత్త స్టర్లింగ్‌నిల్వలు చూపితే లాభంలేదు. వాటిని మనం డాలర్లలోకి మార్పిడికి చేసుకునే అవకాశం నేడుకాకుంటే రేపైనా వున్నదని ఖండితంగా మనం అమెరికాతో చెప్పగల్గివుండవలెను.

యుద్ధసమయంలో మనద్వారా చేకూరిన డాలర్ నిధిని స్వంతంకోసం చాలాభాగం ఇంగ్లాండు వినియో గించుకొనెను. మొత్తం మొదటివంగిరా: కీన్స్‌ప్రభువు. హాలిఫాక్స్ ప్రభువు అమెరికాలో చేరంజేసి సంపాదించుకునే డాలర్‌నిధిలో మనకూ భాగంరావలెను.

మెక్సికో (అమెరికా అనుకొనివున్నరాజ్యం) లో స్పెయిన్ ప్రజాప్రభుత్వం ఒకటి ఏర్పడింది. దానికి అందరూ సహాయపడవలెనని డాక్టర్ నెగ్రిన్ కోరుతున్నారు. సోవియట్‌రష్యా వెదిక్కి, జర్మనీ పక్షన పోరాడిన స్పెయిన్ సైనికదివిజనువల్ల కలిగిన నష్టాన్ని భర్తీస్తానని జనరల్ ఫ్రాంకో మాస్కోకు కబురుపంపినారు. ఆడివిజన్ను ఎవరు పంపారు? అవి గట్టిగా రష్యా ఇటీవల మళ్ళీ ఫ్రాంకోను బెదిరించివుండెను.

'సామ్రాజ్యవాదీ' స్టాలిన్! ఎంతమాటంటివి! 40 ఏండ్లనుంచి జపాన్‌పై నీకు పగ? 1904 లో సిగర్వశత్రువైన చక్రవర్తి జులగానికి జపాన్ బుద్ధి చెప్పకపోతే, 1905 లో నీకు రష్యా విప్లవనాంది ఎక్కడిది? 1917 లో చక్రవర్తిసైన్యం పశ్చిమ రంగంలో అవమానం పొందకపోతే, నీకు రష్యావిప్లవ మెక్కడిది! అదిలేకుంటే నీవెక్కడుండేవాడివి? సియల్పుకు వాడు అంటిస్తూ, చక్రవర్తి దోహుకుంల పాదరక్షలు తయారుచేసేవాడివి.

అధికారం హస్తగతంకాగానే మీతలయు తిరిగిపోతవిగదూ! అక్కడ చెర్చిల్, ఇక్కడ స్టాలిన్ ఒకేతత్వం జీర్ణంచేసుకుంటున్నారే! ఇక లోకం బాగు పడ్డట్టే!

పర్యవసానం: కురైల్‌దీవులు, సఖలీన్‌ప్రాంతం రష్యావశం, సముద్రంలోకి రష్యానౌకలకు ఉత్తరాన స్వేచ్ఛగా దారి దొరికింది.

జపాన్ను నలిపేసి దాని సామ్రాజ్యతత్వాన్ని స్టాలిన్, జర్మనీనిపంచి దానిఅధికారాన్ని ఇంగ్లాండు అమెరికాలు పంచుకుంటే, ప్రపంచం చల్లబడుతుందా విబుధులారా. మీరేచెప్పండి.

చైనాలో కేంద్రప్రభుత్వానికి కమ్యూనిస్టు పార్టీకి మధ్య రాజీమాటలు జరుగుతున్నవి. రష్యా గట్టిగా రాజీపడక తప్పదంటే కమ్యూనిస్టులు కాదంటారా!

ట్రాంజీర్ ఎవరిదో! వేరా అంతర్జాతీయ రాజ్యం అని జనరల్ ఫ్రాంకోకు శ్రీముఖంయిచ్చారు.

దేశాలంతిరిగి సంపాదించిన లాభాలు

తాతా బిర్లా ప్రభృతులు ఇంగ్లాండు, అమెరికాలు తిరిగి మూటగట్టుకొచ్చిన మాట లివిగో:

'విదేశీయుల ధనసహాయం, టెక్నీషియన్ల సహకారంలేనిది, ఇండియా సత్వరంగా పారిశ్రామికంగా ముందడుగు వేయలేదు. పెట్టుబడిలో భాగం వాళ్ల కిగినంత ఇస్తేగాని విదేశీయులు సహాయపడమంటున్నారు. ఇంక రెండేండ్లవరకు అమెరికా, ఇంగ్లాండుల ఫ్యాక్టరీలలో నుంచి ఒక్క యంత్రంకూడా రాదు!'

లండన్‌లో వేవెల్

బ్రిటిష్ మంత్రివర్గంతో వైస్రాయివేవెల్ జరుపుతున్న సంభాషణలు వారంరోజులలో పూర్తి యౌనని తలంచబడుచున్నది.

కొత్తస్లామ యేమీలలోచింపపడలేదని, క్రిప్సు ప్రతిపాదనల పునఃపరిశీలనే జరుగుచున్నదని అమెరికా అసోసియేటెడ్‌ప్రెస్ విలేఖరి తెల్పుచున్నారు.

వెంకటగిరి జమీన్ గ్రామాలలో ఆంధ్రకేసరి పర్యటన

—///—

ఆంధ్రకేసరి ప్రకాశంపంతులు నెల్లూరుజిల్లాలో 14, 15 తేదులందు సంచారం చేస్తారు.

9, 10, 11 తెనాలి, బాపట్ల తాలూకాలలోను, 12, 13 తేదులందు ఒంగోలు తాలూకాలోను సంచారంచేసి, నెల్లూరుజిల్లాకు వస్తారు.

14 తేది ఉదయం మెయిల్‌లో సూళ్లూరుపేట వస్తారు. ఉ॥ 8 గం॥కు సన్మానం, సభలో ఉపన్యాసం.

అక్కడనుంచి మధ్యాహ్నం ప్యాసింజర్‌లో నాయుడుపేట. సాయంత్రం 6 గం॥కు బహిరంగ సభ. రాత్రి ప్యాసింజర్‌లో గూడూరు ప్రయాణం.

15 తేది ఉదయం 8 గం॥కు గూడూరులో పౌర సభ, సన్మానం.

అక్కడనుంచి మధ్యాహ్నం—వెంకటగిరి ప్రయాణం. సాయంత్రం 7 గం॥కు బహిరంగసభ, సన్మానం.

వెంకటగిరి, నాయుడుపేట, సూళ్లూరుపేటలలో ప్రతిచోట రు 1116 లున్ను, గూడూరులో రు 500 లు తక్కువగాకుండున్ను నిధి సమర్పించబడును.

ఆయాచోట్ల సభలకు ప్రజలు వేలకు వేలుగా విచ్చేయప్రార్థన —వెన్నెలకంటి రామయ్య.

జమీందారీవిధానం రద్దుకావాలి

జమీందారీవిధానం రద్దుకావాలి అని ఆగస్టు 30 తేది పి. రామస్వామిరెడ్డియార్‌గారి అధ్యక్షతన జరిగిన దేవకోటతాలూకా రైతుకాంగ్రెస్ దాడసింగపురం కంమహాసభలో తీర్మానించింది. సభను ఆంధ్రకేసరి ప్రకాశంపంతులు ప్రారంభించారు. ఒదేడుల్లా జాతీయపతాకం ఎగురవేశారు.

నె॥ జిల్లాలో రంగాంగారి సంచారం

ఆచార్య రంగాగారు ఈ నెలాఖరులో ఒకవారం రోజులు నెల్లూరుజిల్లాలో పర్యటనచేస్తారు.

సెప్టెంబర్ 10 విద్యార్థి దినోత్సవం

రాష్ట్ర విద్యార్థికాంగ్రెస్ తీర్మానాలు,

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ కార్యవర్గం 2 తేది కాకినాడలో సమావేశమై రాష్ట్ర మహాసభను రాయలసీమలో జరుపుటకు అంగీకరించారు. రాయలసీమకు ఆహ్వానించిన అన్ని సెంటర్లకువెళ్లి, వేరొక స్థలనిర్ణయంచేయుటకుగాను ఉపాధ్యక్షులు ఎ. యస్. ఆర్. కృష్ణగారిని నియమించారు. మహాసభ నవంబర్‌లో జరుపబడును.

విద్యార్థుల సమస్యలపై అనేక తీర్మానాలుచేశారు. కంభం హైస్కూలులో, విద్యార్థికాంగ్రెస్‌లో సభ్యులుగా చేరుతున్న విద్యార్థులను హెడ్మాష్టరు అనేక రీతుల బెదరించుచూ, దండించుటను నిరసించారు. ఇరవయ్యో శతాబ్దంలో పరతంత్రదేశంలో ఉన్నవాటితోపాటు జాతీయ రాజకీయాల మాటెత్తకూడదం తర్కమని తలపెట్టక, మహోదరిని చేయుచున్న హెడ్మాష్టర్‌వైఖరి నిరసింపబడవలసినది.

స్కూల్ ఫైనల్ విద్యార్థులకు హైస్కూళ్ల తెరచిన మూడుమాసాలవరకు పాఠ్యపుస్తకాలులభ్యం కాలేదు. కాబట్టి మూడునెలల కోర్సు తగ్గించవలసినదని యూనివర్శిటీ అధికారులను కోరారు. ఈ విషయమై అన్ని కేంద్రాలలో 10 తేది సభలుజరిపి ఆందోళన గావించవలెనని తీర్మానించారు.

ఈసంవత్సరం ఆగస్టు 15 వరకు రాష్ట్రంలో సభ్యత్వం 23,698 ఇంకా సభ్యులు చేర్చబడుతున్నారు. 30 వేల పూర్తిచేయుటకు నిశ్చయించుకున్నారు.

గుంటూరులో హోటల్ వర్కర్ల అధికారులపైన 'ఆర్థాన్నం చతుర్మధ్యం' లాగావుంది అన్నప్రతిభోజనం. పలుప్రాంతాల మధ్యన విద్యార్థులను బలిగొన్నది. హోటల్సు, భోజనం, నగర పారిశుధ్యం విషయంలో హెల్తు అధికారులు తగుశ్రద్ధ తీసుకొని ఆరోగ్యరక్షణ కల్గించాలని కోరారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయమును వాల్తేరు మార్పువద్దని, అనంతపురంలో ఇంజనీరింగ్ కాలేజి స్థాపించాలని తీర్మానించారు.

ఆంధ్రబ్యాంకి లిమిటెడ్.,

హెడ్ ఆఫీసు:—బందరు (స్థాపితము 1923) (షెడ్యూల్డు బ్యాంకి) మద్రాసు బ్రాంచి : 378, ఎస్ప్లనేడ్,

— నెల్లూరుబ్రాంచి - ట్రంకురోడ్డు. —

డిపాజిట్ రేట్లవివరములు:

కాల్ డిపాజిట్లు:—	....	....	½%
డిపాజిట్లు:—	1	మాసము	} 1%
	2	మాసములకు	
..	3 నుండి 5	..	1½
..	6	..	2%
..	7 నుండి 9	..	2¼%
..	10 నుండి 11	..	2½%
..	12	..	3%
..	2 సంవత్సరములకు		3¼%
కర్రెంట్ డిపాజిట్ అకౌంటు			½% రోజువారి నిలువమీద
సేవింగ్సుబ్యాంకి అకౌంటు			2% నెలవారి కనిష్ఠ తక్కువ నిలువమీద
3 సం॥ల క్యాష్ సర్టిఫికెట్లు			Rs. 89½

నెల్లూరు కమిటీ మెంబర్లు:

(1) శ్రీయుత బెజవాడ గోపాలరెడ్డిగారు (చేర్మన్)

(2) .. రేబాల పట్టాభిరామిరెడ్డిగారు

(3) శ్రీయుత రావుసాహెబ్ మండవా సుబ్బయ్యశ్రేష్ఠిగారు

(4) .. వాకాటి సంజీవిశెట్టిగారు

(5) .. పైడా సుబ్బరామయ్యశెట్టిగారు

అన్నివిధములయిన బ్యాంకింగు వ్యవహారములు జరుపబడును, బంగారము, వెండి నగలు గవర్నమెంటు పత్రములమీద అప్పులియ్యబడును, హిందూదేశములోని అన్ని ముఖ్యప్రదేశములకు డ్రాఫ్టులను కొద్దికమీషనుతో యివ్వబడును.

పి. యస్. మూర్తి,

ఏజంటు — నెల్లూరుబ్రాంచి.

నెల్లూరు జిల్లాబోర్డు

ప్రకటన

ఇందువల్ల యావన్మందికి తెలియజేయడమేమనగా కోవూరువాస్తవ్యులు కీర్తిశేషులైన నన్నపురెడ్డి శేష రెడ్డిగారు తే 22-11-1939 ది వ్రాసిన వీలునామాపర్ల నెల్లూరు జిల్లాబోర్డుకు సంక్రమించి నెల్లూరు జిల్లా బోర్డువారి స్వాధీనంలోవుండు భూములను విక్రయిం చుటకు నెల్లూరు జిల్లాకోర్టువారు 1945 సంవత్సరపు ఓ. పి. నెం. 9 ఋలో యుత్తర్వు యిచ్చినందున 1945 సం॥ సెప్టెంబరునెల తే 17 ది ముదిమూడిగ్రామము లోని భూములను, తే 18-9-1945 ది కోవూరు గ్రామములోని భూములను సదరు గ్రామముల చావ డీలవద్ద బహిరంగముగా యాలంద్వారా విక్రయించ బడును. సదరు యాలములలో పాటలు పెట్టనుద్దేశించు వారు సదరు భూములయొక్క వివరములను, యాలం షరత్తులను నెల్లూరు జిల్లాబోర్డు ఆఫీసునుండి స్వయ ముగాగాని లేక వ్రాతమూలముగాగాని తెలుసుకో వచ్చును.

జిల్లాబోర్డుఆఫీసు, నెల్లూరు. తే 28—8—45 ది } పి. గోవిందురెడ్డి, ప్రెసిడెంటు.

కావలి డి. ము. కోర్టులో
స్మాలు 238/45

వాది: పచ్చిపులుసు లక్ష్మీనరుసు

ప్రతివాదులు: 1. లక్కింపూడి నాగయ్యవగైరాలు

1. లక్కింపూడి నాగయ్య, 2. రొడ్డా రోశ గారు, 3. ల. పేతకొండదు, 4. రొడ్డా చినకొండదు అనేవారికి.

యీనెంబరున వాది ప్రాంసరినోటు కాలాకు అసలుఫాయిదాలలో తోశవేసినది పోను నిల్వరు 90 రూప్యా లిచ్చుంబోటి రాబట్టుకొనుటకుగాను మీమీద దావాచేసినారు. మీ ఆక్షేపణలను 14—9—45 తేది పగలు 10 గంటలకు కోర్టులో తెల్పుకోవలసినది.

కావలి 2—8—45 } డి. రంగయ్య బి. ఎ. వాది ప్లీడరు.

కావలి డిస్ట్రిక్టు మునసబు కోర్టులో.
స్మాలు నె 222/1945

వాది: టి. కుబేరుసింగు

ప్రతివాద్లు: 1. పాలవాటి బసవయ్య
2. కోటు అల్లూరయ్య

కోటు అల్లూరయ్య పేరట 1ప్రతివాది చంద్రభాను నామసంవత్సర అధిక జేష్ఠ బహుళ 8 తారీఖున వ్రాయించియిచ్చిన ప్రాంసరినోటును సదరు అల్లూ రయ్య యీ వాదిపేరట 1—4—45 తేదిన ట్రాన్ప్ఫరు చేసినందున సదరు ట్రాన్స్ఫరుమూలకంగా వాది ప్రతివాద్లమీద దావా చేసినందుకు 1వ ప్రతివాది దావా నోటీసునిమిత్తం కోర్టువారు 14-9-45 తేదికి వాయిదా వేసినారు. గనుక సదరు వాయిదారోజు పగలు 10 గంటలకు కోర్టుకు హాజరై తనరుగల ఆక్షేపణల తెలుపుకోవలెను.

కావలి 1—9—45 } రేపూరు వెంకటసుబ్బయ్య వాది-వకీలు

సుధా చంద్రిక.

"అన్ని శగలను అద్భుతముగ తగ్గించును"

అన్ని చోట్ల దొరకును.

క్షీరసముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

నెల్లూరు ముచ్చట్లు

లకీబోర్డు

శ్రీ ఎగ్జిబిషను ఎనిమిదంగళ్లతో కాలోదు ఉంది యిప్పుడు. ఆడీ గాజులు, పోడాటుప్లు, గబ్బు ద్యాన్సు, లకీబోర్డు విశ్వరూపం దాల్చింది. ఎంతవేసినా ఆహుతి చాలడంలేదు. ఆడవాళ్ల చేతుల్లోని గాజు లతో సహా ఊడిపోతున్నవి. మొన్న నెల్లూరులో ఒక యిల్లాలు చేతులోని ఆరు గాజులు అమాంతంగా జారిపోయి 200 రూపాయలకు కుదవబడి లకీబోర్డుకు చెందవలసిన వివరాలవీధిలో ఒకయువకుడు ఏడుస్తుంది నాడట. బెంగాల్ క్షామానికి మనుషులాహుతైనట్లుయీ నెల్లూరు లకీబోర్డుకు జిల్లాలోని సొమ్మంతా ఆహుత వుతున్నది. అధికార్లకు యీ నాలుగైదు వారాలు దానిదోపిడి విధానాన్ని వివరంగా చెప్పాము. కాని పట్టిసంగతి ఎవరికిపట్టింది? అన్నిపత్రికలు జాతక ఫలితాలిస్తుంటే మేము లకీబోర్డు వార ఫలితాలిస్తు న్నాము చిత్తగించండి.

1—9—45

లాగాట్టుకొన్నవారు	మొత్తం.
పొన్నలూరు జయరామయ్య	రు 70-0-0
యేటూరు సుబ్బరామిరెడ్డి	60-0-0
సింకంటి కోటేశం	40-0-0
వాకాటి రంగయ్యశెట్టి	25-0-0
దువ్వే కాలేషా	30-0-0
చేరెడ్డి నర్సారెడ్డి	20-0-0

2—9—45

బత్సల రామిరెడ్డి	30-0-0
రంగుల వెంకటసుబ్బయ్య	20-0-0
వాకాటి రంగయ్యశెట్టి	35-0-0
జయలక్ష్మి అండ్ కో	300-0-0
యేటూరు సుబ్బరామిరెడ్డి	100-0-0
సోమయాజుల సుబ్బరామయ్య	50-0-0

3—9—45

దామెగుంట వీరారెడ్డి	108-0-0
జయలక్ష్మి అండ్ కో	400-0-0
కోడూరు గోపాలరెడ్డి	35-0-0
వాకాటి రంగయ్యశెట్టి	50-0-0
సోమయాజుల సుబ్బరామయ్య	40-0-0
యేటూరు సుబ్బరామిరెడ్డి	120-0-0
చేరెడ్డి నరసారెడ్డి	25-0-0

4—9—45

బత్సల రామిరెడ్డి	25-0-0
దామెగుంట వీరారెడ్డి	35-0-0
కోడూరు గోపాలరెడ్డి	30-0-0
జయలక్ష్మి అండ్ కో	250-0-0
వాకాటి రంగయ్యశెట్టి	35-0-0
సోమయాజుల సుబ్బరామయ్య	20-0-0
కాటిక్యంద్వారా మెరవపర్తి దాలిరెడ్డి	70-0-0
ఎస్. ఉస్మానుసాహెబు(కంపెనీ ఆట)	0-0-0

5—9—45

యేటూరు సుబ్బరామిరెడ్డి	50-0-0
వేమూరి నారాయణయ్య	40-0-0
వాకాటి రంగయ్యశెట్టి	20-0-0
సోమయాజుల సుబ్బరామయ్య	15-0-0
ఎస్. ఉస్మాను సాహెబు (కంపెనీ ఆట)	0-0-0

6—9—45.

అలాల బాలవున్నయ్య	30-0-0
యేటూరు సుబ్బరామిరెడ్డి	60-0-0
సోమయాజుల సుబ్బరామయ్య	35-0-0
జయలక్ష్మి & కో	300-0-0
బోర్నాల క్రిష్ణయ్యశెట్టి	25-0-0
హోటల్ మల్లయ్య	100-0-0
రంగుల వెంకటసుబ్బయ్య	30-0-0
కేతిరెడ్డి శంకరరెడ్డి	45-0-0
నారా రామయ్య	25-0-0
కొత్తల రమణయ్య	20-0-0
యస్. ఉస్మానుసాహెబ్(కంపెనీఆట)	0-0-0

ఇందులో యింకోవిశేషము: తాతెడ్డకోతి వనమెల్లా చెరిచిందన్నట్లు: కొంతమంది పెద్దమనుషులు వాళ్ళ డబ్బుపెట్టి ప్రక్కనుండే పిల్లలద్వారా ఆడించి ఆ పిల్లలను దురలవాట్లకు ప్రోత్సహిస్తున్నారు. మీ మీ పిల్లలను జాగ్రత్త జేసికోండయ్యా: యీ లకీ బోర్డేమో నెల్లూరంతా ముణిగిందాక పొయ్యేట్టులేదు.

అమ్మయ్యో! కుష్టు-

★ భయపడకండి.

—27 సంవత్సరముల పరిశోధన ఫలం.—

18 రకముల కుష్టులు, బోద తెర జూర కాం, బొల్లి సవామేహములకు మా రిజిష్టర్డు లెప్రసీ క్యూర్ వాడండి. 10 బాటిల్లకు కేవలం ఉచితం. వివరములకు: లక్ష్మీ అంట్ కో., హెడ్డాఫీసు వాల్తేరు R. S. బ్రాంచీలు: (1) మెయిన్‌రోడ్డు, రాజమండ్రి. గాంధీనగర్ బెజవాడ (3) తపాలుపెట్టె 137, మదరాసు, (4) 4059 మహాకాళిబజారు, సికింద్రాబాదు. (5) రాణీహట్, కటకం.

అవీ—ఇవీ

నెల్లూరుతా. మధమనూరులో 2 తేది వడ్డివాళ్ల కొట్లా డుకున్న సందర్భంలో మల్లె వెంగలస్వామి అనే యతడు 3 తేది ఉ. 4 గం. కు గూడూరు ఆసుప త్రిలో చనిపోయినాడు.

* * *

జూన్ 16 జరిగిన కావలి తా. లింగంగుంటలో కోనేటిదగ్గర జరిగిన కొట్లాట సందర్భంలో సర్వేపల్లి చినమాలకొండయ్య ఆరోజే చనిపోయినాడు. సెష న్సు కోర్టులో విచారించి, 6 తేది నాగులూరు సుబ్బ రామయ్యకు ద్వీపాంతరవాసశిక్ష విధించబడ్డది.

* * *

పొన్నెపాలెం మజరా పల్లిపాలెంలో 21-4-45 తేది జరిగిన కొట్లాటలో మన్నెం సుబ్బయ్య చనిపో యినాడు. ఆ సందర్భంలో సెషన్సుకోర్టువారు 4 తేది జానా సుబ్బరామయ్యకు మాత్రం 4 సం॥ కఠినశిక్ష విధిస్తూ తక్కిన నలుగురు ముద్దాయిలను విడుదల చేశారు.

* * *

తాళ్ళపూడి వేణుంబాక రామిరెడ్డి హత్యకేసు 11 తేది సెషన్సులో విచారణ.

* * *

సబ్‌జడ్జి మార్కండేయులుగారి స్థానంలో సె.కె. బాలరావుగారువచ్చిరి. వీరు రేపు విదియ శనివారం నాడు ప్రిన్సిపల్ సబ్‌జడ్జిగా ఛార్జి పుచ్చుకుంటారట. మరు రైన ఘటము.

* * *

రుద్రమదేవి నాటకం 8 రాత్రి జస్టిస్ రాజమన్నా రోగారి సమాదరమున టౌనుహాలులో ప్రదర్శింప బడును. ఇందులో ఆదవి, యీదేవి యిద్దరూ పాల్గొంటున్నారు.

ప్రముఖ లాయరు, జస్టిస్‌సోమయ్యగారితమ్ముడు, వి.రామస్వామయ్యగార్యగారుచాలారోజులుగజబ్బుతో వుండి 2 తేది మరణించిరి. వారి కుటుంబానికి మా సానుభూతి.

* * *

(కొరవ 7.వ పేజీలో)

నె. జిల్లా కాంగ్రెస్ సంఘము

16—9—45 తేది మధ్యాహ్నం 3 ఘంటలకు జిల్లా కాంగ్రెస్ కార్యసంఘ సమావేశము, సాయంత్రం 5 గంటలకు సామాన్యసంఘ సమావేశము, నెల్లూరులో కాంగ్రెస్ ఆఫీసునందు జరుగును.

—బొమ్మా శేషురెడ్డి, కార్యదర్శి.

పెళ్లిళ్ల పురాణం

చిత్రగుప్తుడు

గత 26 తేది నెల్లూరు అనాథశరణాలయంలో వి. ఆర్. కాలేజి అర్థశాస్త్రోపన్యాసకుడు పి. చంద్రశేఖరరెడ్డిగారు, గూడూరు బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డిగారి తనయ శకుంతలమ్మను ఆర్య సమాజపద్ధతిలో పత్రేటి సుబ్రహ్మణ్యాచార్యులుగారి పౌరోహిత్యాన వివాహ మాడెను. ఆర్యసమాజ పద్ధతి కొందరికిచ్ఛేపించినా, ఎవ్వరికితెలియనివిధంగా (పౌరోహితుడికిగూడా తెలియదులెండి) మనవారు జరి పేపెళ్లిళ్లకంటే సంస్కార్తాన్ని తెలుగులో చెప్పి వధూవ రులకు విధులను తాముతెలుసుకొని పాణిగ్రహ ణము, సప్తపది, మున్నగు ముఖ్యవిధుల అభిప్రాయా లనందరికి తెలిసేట్లుచేసిన ఈపద్ధతి చాలాబాగున్నది. పైగా యిది యీ దేశంలో హెచ్చుమంది అవలంబి స్తున్న విధానమేగాని విజాతీయంకాదు.

అంతా వరేగాని విద్యాధికులైన పి. సి. రెడ్డిగారే 20 వేల వరకట్నం తీసుకున్నారని కొందరు ఆక్షే పిస్తున్నారు. ఆ రహస్యం ఆక్షేపించేవారికంటే అర్థి కశాస్త్ర పండితులైన పి. సి. రెడ్డిగారికే యెక్కువ తెలుసునని నాసమాధానం.

* * *

తిక్కవరపు రామిరెడ్డిగారి పుత్రిక శ్రీమతి శకుంతలాదేవిగారికిపీ. టి. యూ. కృష్ణారెడ్డిగారికిని గత 26 తేది మదనపల్లిలో వివాహంజరిగింది. వివా హం రిజిస్టరు చేసుకొని పూలదండలు మార్చుకు న్నారు. అంటే ఇది రిజిష్టర్ వివాహమన్నమాట. రెడ్డిగారి మూడవ కుమార్తె అనసూయాదేవి వివాహ మప్పుడు (అదీగూడ రిజిస్టరు వివాహమైనా) మంగళ సూత్రధారణదికములు యధావిధిగా జరిగినవి. ఈ వివాహానికి పూలదండలు మార్చుకున్నారేగాని మంగ ళసూత్రధారణ లేదు.

మంగళసూత్రధారణనేది ఉత్తర హిందూ స్థానంలోలేదు. అక్కడ పూలదండలు మార్చుకో వడంమాత్రమే. దక్షిణ హిందూదేశంలో మంగళ సూత్రధారణ సమయంలో చెప్పే 'మాంగల్యంతంతు నానేనా' అనేమంత్రం వేదోక్తంగాదనిన్నీ, మధ్యలో ఏర్పడ్డదనీ చెప్తారుకాని ఇంకా ఎన్నివిషయాలలోనో ఉత్తరప్రాంతానికీ, దక్షిణ ప్రాంతానికి ఆచార వ్యవ హారాలలో ఇంకా చాలా భేదాలున్నవి. దక్షిణ ప్రాంతాదార వ్యవహారాలే చాలా పురాతనమనీ, నాగ రీకమనీగూడా అంటారు. ఈ మంగళసూత్రధార ణనేది నిన్న నేటిదిగాదు. హరిశ్చంద్రుని భార్య చంద్రమతిదేవి కాటిఘట్టంలోగూడా మంగళసూత్ర ప్రస్తావనవున్నది. జ్యోతిష్ శాస్త్రంలోగూడ మంగళ సూత్ర ప్రసక్తివున్నదంటారు.

ఏదియెట్లున్నా, ఈ ఆచారం అనాది ప్రసిద్ధంగా వున్నప్పుడు, దీనివల్ల ఏమాత్రం నష్టంలేనపుడు, ఇది లేనందువల్ల పద్ధేనష్టత ఏమీలేనపుడు దీన్ని తొల గించవలసిన అవసరం కలిపించదు. కొన్నిదేశాల్లో వివాహచిహ్నంగ ఉంగరాలైనావుంటున్నాయి గనుక అధమం వివాహస్మృతిని జ్ఞప్తికితెచ్చే గుర్తుగానైనా ఈ మాంగల్యధారణాన్ని ఆచరించటంలో తప్పేమీ లేదు.

స్టాలిన్, మాలటావ్ మున్నగు రష్యాదేవతలు చెప్పేదే వేదం అనే మాస్కో మానస పుత్రులైన బసవారెడ్డి శంకరయ్య దగ్గరసంబంధీకుల్లో ఇటీవల జరిగిన పెళ్లిలోగూడా పూలమాలలకు మంగళసూత్రం కట్టి ఆపూలమాలను మెడలోవేశాం.

రిజిష్టర్డు వివాహమన్నది సాంఘికార్థికంగాకొన్ని అధికారాలను కల్పిస్తున్నది కాబట్టి దాన్ని ఆక్షేపింప చంలేదు. కాని దాంతోపాటు మాంగల్యధారణంగూడ వుండటం మనదేశాచారాలకు అవసరమని మా అభి ప్రాయం.

నెల్లూరు రెడ్‌క్రాస్ సంఘము

నెల్లూరు రెడ్‌క్రాస్ సంఘమువారు గత సంవత్స రికపు సమావేశమును 2—9—45 తేదిన జరిపిరి. సదరు సమావేశములో నెల్లూరుజిల్లా కలెక్టరుగారైన శ్రీ టి. ఎ. వర్గీస్‌గారి ప్రతిపాదనపై బెంగళూరు విశాలపల్లము జిల్లాలో రెడ్‌క్రాస్ పన్ను విరివిగా చేసి అనుభవము గడించిన శ్రీమతి రాజం రామ స్వామి (జిల్లా జడ్జిగారైన శ్రీ పి. ఎస్. రామస్వామి గారి సతీమణి)గారు అధ్యక్షురాలుగా ఎన్నుకోబడిరి. ఈపురములో వలకబిడిగల నారీమణుల సంఘము ఒకటి ఏర్పాటుచేసి శిశుసంరక్షణ కార్యక్రమము త్వరలో విరివిగా జరుప ప్రయత్నములు జరుగు చున్నవి.

—టి. వి.

రుద్రమ దేవి

ప్రకాశకులు: కృష్ణ ద్వయం.

కర్తలు: వె. వెంకటరామయ్య, యస్. యస్. కృష్ణమూర్తి.

8-9-45 పురమందిరంలో శనివారం

ఘ. న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నారుగారు అధ్యక్షం వహింతురు.

నాటకం ఆరంభం రాత్రి 10 గంటలకు

నటీనటులు: సుబ్రహ్మణ్యకుమారి, కాశీబెందు, కామరాజుగడ్డ, కె. యం. కృష్ణమూర్తి, తదితరులు.

విమర్శాతరంగాలు

అందని పూలు దేవుని కర్పితం

తెలివితక్కువవారు మాత్రమేగాదు, అతి తెలివిగలవారూ ఉన్నారు. వారిలో రాజాజీ అఖండమేధావి గూడ. కాని 'అత్యబ్దయః పతనహేతుః' అంటారే విబుధులు!

ఎంతటి అతి తెలివిగలవారు నైతం కాలవాహిని తెలుసుకొని, వాస్తవిక పరిస్థితుల ననుసరించి నడవలేకపోతారు. ఊరంత ఒకదోవనపోతే ఉలిపికట్టె మరొకదోవనపోయినట్లుఅన్నిరాష్ట్రాలలోను (1937) కాంగ్రెస్ మంత్రివర్గాల కాలమందు దురుకుగా సంస్కరణలు జరిగిపోయినాయి కాస్తో కూస్తో. అద్భుతంగా సున్నకొన్న హల్లికి హల్లీ మనరాష్ట్రంలోనే. ఇది అతితెలివిమహిమ. తన్నాను కొల్లాకొట్టించబోయిన తెలివి తెల్లవారి పతనమైపోసున్న తన్నాను పైకి సుంతించన్నమాట నగ్నసత్యమేగదా! అంతా క్రిప్స్ ప్రతిపాదనల నిరసించి, అతి తెలివి మితిమీరి లవి అంగీకరించటమే మంచిదనటం యింకా పాతబడలేదు. దేశమంతా త్యాగ గుండంలో దుమికి, జీవన్మరణ సంగ్రామంలో మునిగియున్న సమయమందు ఉద్యోగాలకును పరిహసించటమేగాక, పదవులు తెగ్గొట్టడం అవసరమని ధర్మోపదేశాలు చేసి, దేశానికి నల్పిన మహాపచారం ఎన్నటికినీ మరువరాదు. తీరా యీనాడు పోరాటమైనరి సువశమింప చేసి, పరిష్కారమార్గముకు పదవీ స్వీకరణకు కాంగ్రెస్ సుముఖత్వం గోచరమయ్యేసరికి స్లేటు ఫిరాయించాడు. ఇదియంతయు అతి తెలివి పరిణామమే గదా? "ఇప్పుడు పదవులు స్వీకరించటానికి తయారైతే, 'భేషుగ్గా తీసుకోండి' అని కిరీటం నెత్తినపెట్టి యుద్ధపరిణతంగా ఏర్పడిన అనేక సమస్యల పరిష్కారభారమునుండి తాము విముక్తులై అధికారులు ఆ బాధ్యతను మననెత్తిన పుంచుతారు. కాబట్టి ఎన్నికలయ్యేవరకు మనకు పదవులువద్దు" అంటాడు రాజాజీ. పదవులు, అధికారం మనపరంచేసే యిచ్చ గవర్నర్లకు లేదుగాబట్టే అసెంబ్లీలను రద్దుపరుస్తున్నారు. పైవిధంగా తమ ఉపన్యసించకముందే బీహార్‌లో రూదర్‌ఫర్డ్ గవర్నర్ అసెంబ్లీని రద్దుచేసి ఇతర గవర్నర్లు ఆయన మార్గమునసుసరిస్తున్నారు. దీనిని తమరెట్లు సమ్మతించగలరు? అందని పూలు దేవుని కర్పితం" అన్నట్లు అందని ద్రాక్షపండ్లు పుల్లటివని నక్క తలపోసినట్లుగనేవుంది. గవర్నర్లు అసెంబ్లీలను రద్దుచేస్తుండగా మనకు పదవులువద్దని తమరనటం. బ్రిటిష్ అధికారుల చర్యను సమర్థించు యీ ఇంద్రజాలిక మహాత్మ్యం అందరికీ తెలుసు. ఇందు కతతెలి పదిలేదు.

నెహ్రూలాంటి నాయకులు యుద్ధ సమస్యల పరిష్కరించడం యీ ప్రభుత్వముకు చేతగావివని, ప్రజాప్రభుత్వాలే అవని చేయగలవని అంటూంటే ఒట్టలరికు. మోకాళ్లకు ముడిపెట్టే యీ మహేంద్రజాలమేమిటి బాబూ?

అతితెలివిగలవారమను నిగర్వంతోగాక, వాస్తవిక ప్రపంచంలో, వాస్తవికులవలె వ్యవహరించండని మామనవి.

కాంగ్రెస్ క్రమశిక్షణ

ఆగస్టు తీర్మానము, దానితత్వమును భిన్నముగా వ్యవహరించటమేగాక, కాంగ్రెస్‌ను త్రుంగదీసి పైకి రావటమే కమ్యూనిస్టుల ఆశయం. అట్టివారికి కాంగ్రెస్‌లో స్థానం వుండరాదు. కాన బొంబాయిరాష్ట్రీ కాంగ్రెస్‌కమిటీ 'కమ్యూనిస్టు కుట్లను కడిగి వేయటానికి ప్రారంభించింది. ఇందుకు నాందియే వల్లభ పైని అధికారపదవులనుండి పీకివారేయుటం.'

కాంగ్రెసు బ్రహ్మాండమైన జాతీయోద్యమమేగాక జాతీయపార్టీగూడా. మిలిటరీలో క్రమశిక్షణ యెంత అవసరమో రాజకీయపార్టీలలోనూ క్రమశిక్షణ అంతే అవసరం.

పరిరదేశాలలో జాతీయోద్యమం ఫలప్రదం గావాలంటే, జాతీయ పోరాటకర్తలలో విప్లవ కార్యాచరణైక్యత, ధార్మైక్యత అవసరం. కాబట్టే జవహర్‌లాల్ నెహ్రూ మన కాంగ్రెసు 'జాతీయోద్యమమేగాక, జాతీయపార్టీ' గూడ అనటం సముచితం.

పార్టీ క్రమశిక్షణకు కట్టుబడని వ్యక్తులను, శక్తులను, పార్టీసభ్యత్వంనుండి తప్పించటం తప్పని యెవరైన అనగలరా?

ఏరాజకీయపార్టీగూడ గోముఖవ్యాఘ్రాల్లే శక్తులను తనలో ఇముడ్చుకొని పురోగమించజాలదు. కాబట్టే జాతీయోద్యమ శ్రేయస్సుకోరియే బొంబాయి కాంగ్రెస్ ఇతర రాష్ట్రీయులకు అమార్గంచూపింది.

ఇతర రాజకీయపార్టీల సభ్యులకు కాంగ్రెస్‌పార్టీలో స్థానమొసంగక పోవటమును ఏరాజకీయజ్ఞుడును విమర్శింపజాలడు. కాంగ్రెసు ఒక మ్యూతియంగాని, నానాగోత్రికుల జాతీయసర్కస్‌గానీ కాదు. అది జాతీయవిప్లవ పథంకాన కాంగ్రెసు కార్యక్రమాన్ని తీర్మానాలను అమలుజరుపుటలో తటపటాయించు 'అనుమానశక్తుల'కు కూడ కాంగ్రెస్‌లో రావుండరాదు. రాజకీయపార్టీల రాజకీయోద్యమముల విజయం సంఖ్యాబలంమీదగాక, ఆశయబద్ధులైన ఆశయసాధకుల దీక్షాబలంమీదనే ఆధారపడి వుంటుంది. సుసంఘటితులై, క్రమశిక్షణకు బద్ధులైయుండు మైనారిటీయైన చాలునని లెనిన్ ఏనాడోఅన్నాడు.

లెనిన్ మాటలయందలి మంచిని పరిగ్రహించుటను లెనిన్ వారసులనుకొనువారు (!) హర్షించాలకాని ఆక్షేపణమేల? వారి తాటాకుసందడి యేల?

ప్రకాశం నిధి

ఆంధ్రకేసరి ఆంధ్రదేశం ఆకొనసుంచి ఈకొనకు దుట్టబెట్టుకొస్తున్నారు. జైలునుంచి విడుదలైన మరుక్షణమే మొదలు జాతీయ శంఖం పూరించటం. ఆ దే పర్యటన ఇంత వృద్ధాప్యంలోగూడ ఆరోగ్యాన్నిగూడ పరకుచేయక ప్రజాసేవా పరితప్త హృదయుడైన ప్రకాశంపంతులు పర్యటనచేస్తున్నారంటే ఏ ఆంధ్రపుత్రుడు. కాదు స్వాతంత్ర్యయోధుడు. ఆయనకు చేయెత్తి దండంబెట్టడు? యుద్ధవాదులెంత గోలచేసిననేమి? ఆయనే ఆంధ్రప్రజ. కాబట్టే నాప్రజలు అని సగర్వంగా పలుకగల్గాడు!

ప్రజలలో ప్రజమైన ఆ ప్రజానాయకుని గౌరవించుకొనుట, సత్కరించు కొనుటలో అబ్బురం లేదు. ఆపూజా, గౌరవములకు ఎవ్వరి కన్నూకుట్టనవసరంలేదు.

లక్షలార్జించే బారిష్టర్ ప్రకాశం, దారిద్ర్యాన్ని, కష్టపరంపరలనే అలింగనచేసుకొని, 'దిగంబర సన్యాసి' (గాంధిజీ) శుశ్రూషకే కట్టుపడిన మన మాజీమంత్రి ప్రకాశం. ఆయన్ను సత్కరించుకొనుటకు ఆంధ్రులు గడంగారు. ప్రకాశంనిధి లక్ష రూపాయలు ప్రోగుచేయాలని తీర్మానించుకున్నారు.

పర్యటన సందర్భంలో ఊరూరా నిధులు సమర్పింపబడుతూన్నాయి. ఇంతవరకు బహుశః ఇరవైవేల నిధిసమర్పణ జరిగియున్నట్లున్నది. ఆంధ్రులు తలచుకుంటే ఆ 80 వేలు వసూలుచేయలేరా? ఒక్క అమృతసర్ సభలోనే నెహ్రూకు 60 వేలు సమర్పింపబడ. ఇటు మధుర సభలో కామరాజనాడార్‌కు 80 వేలు సమర్పింపబడ. ఆంధ్రులు ఒకే మొత్తంగా 80 వేలు రూపాయలు తమ నాయకునికి సమర్పింపలేరా?

ఏది ముందు?

"కాంగ్రెస్‌వాళ్లు స్వరాజ్యంముందు. రాష్ట్రం తర్వాత అనేపాట పాడటంమానితే ఆంధ్రజాతి బాగుపడుతుంది.... హైదరాబాదు ఆంధ్రులు దూరకులైపోతూ.... స్వరాజ్యం వచ్చేదాకా రాష్ట్రం విషయం ప్రయత్నించకపోవటం. అట్లు ప్రయత్నించేవారిని మీరు తూలనాడటం చాలా విపరీతకరమైనసంగతి."

ఇది మాపై కినుకవహించిన వి. సదానందగారు వ్రాసిన లేఖలోసారాంశం సత్వర ఆంధ్రరాష్ట్ర సాధనాదీక్షకు ఆయన్ను అభినందించవలసిందే.

ఐతే ఆంధ్రాభిమానం అంతుతెలియని అగాధంలోనికి యీడ్చుకుపోరాదు. "హైదరాబాద్ ఆంధ్రులు దూరకులైపోతూ" అని వ్రాయటంతగునా? ఆంధ్రదేశంలోని తురకలు ఆంధ్రులుగా రమకోవటం, ఆంధ్రులు భారత జాతీయులు కాలనటంతో తుల్యమగును. ఆంధ్రాభిమానం ఆంధ్రాభిమానంగారాగని మా అభిమతము. దీనికి సదానందగారు హర్షించెదరను కుంటా.

(ఇక సత్వర రాష్ట్రీ సంపాదనకు మేముగానీ, కాంగ్రెసుగాని ఎన్నడు ప్రతికూలంగాదు. భాషాప్రయుక్త రాష్ట్ర సూత్రము ప్రజాస్వామిక సంస్థయైన కాంగ్రెసు గుర్తించింది దానికే కట్టుబడివుంది. ఐతే చూ. ఆగస్టు 17 తేది జ. రై. లో విమర్శాతరంగాలు)

మూడవ పార్టీ ఉన్నంతకాలం పరిపూర్ణమైన సమగ్రమైన ఆంధ్రరాష్ట్రం ఏర్పడజాలదు. కాబట్టి ఓపికబట్టండి. ఆంధ్రరాష్ట్రం, స్వరాజ్యం రావటంలోనే వస్తుంది. రాజ్యాంగ నిర్మాణ సభలో (Constituent Assembly) ఆ విషయమై అందరికీ న్యాయముగురించి నిర్ణయించుకుందాం. ముందు స్వరాజ్యంఅనటంలో రాష్ట్రీ సమస్య విస్మరించుతున్నామనుకోవద్దు.

రాష్ట్రంకొరకు జరుగు ఆందోళన, స్వాతంత్ర్యసాధనల సామ్రాజ్యవాదుల వలనవల్ల పెడమార్గంపట్టి, అటు రాష్ట్రమూగాకా, ఇటు స్వరాజ్యమునుగాని స్థాపించుకోలేక, పరిహద్దు కీచులాటలతోనే కాలం వెళ్లబుచ్చవలసివస్తుందను భీతి. కాన ఆందరం ముందు స్వరాజ్యంసాధించి, స్వేచ్ఛా వాతావరణంలో, సుహృద్భావంతో భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మించుకుందాం అన్నాం. అంతే "రాష్ట్రం ముందు, స్వరాజ్యం ఆవెనుక" అని కాంగ్రెస్ అనజాలదు. అట్లనటం తగదుగూడ.

జహూం పరాక్!

పిఠాపురం యువరాజా కాంగ్రెస్‌లో చేరాడు.

ఇది ఒకవిధంగా శుభవార్తే. దీనికి ఆనందించవలసిందే. కాంగ్రెస్ ఆశయమగు రైతు.కూలీ.ప్రజా రాజ్యమును అంగీకరించినట్లైనా?

జమీన్‌రైతులుమాత్రం జహూంపరాక్‌గా వుండాలి. జమీందారులు కాంగ్రెస్‌లోచేరి తంత్రమో, మంత్రమో ప్రయోగించకుండా చూచుకోవాలి.

జోహారు!!

—టి. కృష్ణ మోహనదాసు.

—:0:—

సీ॥ ఆకాశమునంటు నా హిమాలయశ్రేణి
  నేతల్లిమాలగా నేర్చికొనెనా!
ఆ గౌతమీ కృష్ణ లాలిముత్యములట్లు
  నేదేవి కటిసీమ నిల్చికొనెనా!
ఆ తెల్లనంద్ర మేయమ్మ తీరాలకు
  వైలుచెరంగుగా జేసికొనెనా!
ఆ నాల్గువదికోట్ల యాదర్శులౌట నే
  కల్యాణి పల్లవి కాన్పుకనెనా!
అట్టి శ్రీజాత మాత కల్యాణచరిత!
విశ్వవిఖ్యాతముత పూత వీరమాత!
పరమ కరుణాసమేతయౌ భరతమాత!
కాంత్రినిద్యార్థదమ్మ! జోహారులమ్మ!!

వీం నూతన కట్టుడముకు

★

నాణ్యమునకు పట్టిత్తనమునకు ప్రసిద్ధిచెందిన మైసూరు టేకికొయ్యను వాడండి.

ఇంకను అనేకరకాల మైసూరు, నైజాము కొయ్య మాశాపున దొరుకును.

అక్కన వెంకయ్య అండ్ సన్సు

తిప్పరాజువారి సత్రంప్రక్కన

ట్రంకురోడ్డు, నెల్లూరు.



తాత్కాలికంగా ఉపశమనము కలిగించే మందులను వాడటం చాలా పెరవెట్టం"

అప్పటికప్పుడు వెంటనే గుణమిచ్చుటయేగాక, ఉబ్బసవ్యాధియొక్క మూలకారణములను రూపుమాపి శాశ్వతంగా నయము చేయునది పురోహిత్‌వారి శ్వాసహారి మాత్రమే. శ్వాసహారిని వాడుట ప్రారంభించినవెంటనే, దగ్గు పోయి, శ్వాసధారాళమగుటయేగాక, శక్తికోశము, ఊపిరితిత్తులు క్రమేణ బలపడి, ఉబ్బసము పూర్తిగా తగ్గిపోవును.

ఉబ్బసము, ఊపిరి పీలుపబంధుట, నడుమునొప్పి, గొంతుకలో వెనకలిగించు దగ్గు, మొదలగు సుంబెజబ్బులకు శ్వాసహారి (సీరంగు ప్యాకెట్టు) ను వాడుము. మలబద్ధకము, పులితేపులు, పిటివే బాధపడు ఉబ్బసవ్యాధిగ్రస్తులు వారు శ్వాసహారి కాంపౌండు (ఎరుపురంగు ప్యాకెట్టు)ను వాడుడు.


అందరుకెమిస్టులవద్దను, 3, 6, 12 బొమ్మల సైజులలో, రు 3-6-0, 6-12-0, 10-0-0 ల ధరలుగలిగినవి లభించును.

మద్రాసు స్టాకిస్టులు:—

మెసర్సు: అప్పా & కో, సైనాబజారురోడ్డు.
.. శ్రీ క్రిష్ణన్ బ్రదర్సు. తంబుచెట్టివీధి
.. అమృత రత్నాకర ఫార్మసీ.
  గోవిందప్పనాయక్‌వీధి.

తయారుచేయువారు:

డాక్టర్ పురోహిత్
ఫార్మసీ.
కొల్హాపూర.



PUROHIT
SHWAS-HARI

కుష్ఠు

బొల్లి, సెగ, సవాయి, మొదలైన
సకల మేహములకు
గ్యారంటీ చికిత్స
10 దినములలో ...
...
రెడ్డి అండు కో (రిజిస్టర్డు)
గోపాలపురము .... తెనాలి

దుర్గా లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులోయుంచి సీల్డువేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి పిన్నవాదవాల పంపుటకు రు 2-0-0. సంవత్సరఫలితం నెలంవారీ రు 3-0-0.

— మేనేజరు

పల్లాప్రగడ రామారావు. తెనాలి.

* మూర్తి స్టోరు *

ట్రంకురోడ్డు : : నెల్లూరు

★

మావద్ద నాగరికమైన అన్ని రకముల మిల్లు, నేతబట్టలు గవర్నమెంటు నిర్ణయించిన ధరలకు దొరకును.

నెప్తలిన్ బాల్సు ★★★

మీకు ఎక్కడా దొరకలేదుగదా? మీ కొరకు ప్రయాసపడి తెప్పించాము. కావలసినన్ని తీసుకపొండి. ధరలు ఎవిమిడదనాలే.

లోకనాథం & సన్సు,

ట్రంకురోడ్డు—నెల్లూరు.

నెల్లూరు సబ్ కోర్టులో

E.P. 73/39 O. S.36/26

వాది: పద్మిపులను సుబ్బయ్య

ప్రతివాదులు: 1. ఆదిరెడ్డి నరసయ్య వగైరా

నెల్లూరు రిజిష్ట్రేషన్ డిష్ట్రిక్టు జిల్లాకా ఉదయగిరి సబ్‌రిజిష్ట్రేషన్లో చేరిన ఉదయగిరి తాలూకా దామం చర్ల మజరా తిమ్మారెడ్డిపాళెం గ్రామంలో ప్రతివాదులకు హక్కు అనుభవంగల మెట్ట సర్వే నె 264 రు య.3.5 సెంట్లు సర్వే నె 383/3యు0-7 ట్లు నె 386/3 0.62 ట్లు కోరు మాగాణి సర్వే నె 402/1 రు య. 1-5 నె 402/2 రు 0-27ట్లు నె 404 రు య. 3.60 ట్లు సర్వే నె 485 రు య. 2-69 ట్లు నె 482 రు య 5-42 ట్లు కోరుమెట్ట సర్వే నె 251 రు య. 0-73 ట్లు సర్వే నె 373 రు య. 4.06 ట్లు మాగాణి సర్వే నె 342/2రు 0-78 నె 385/3 0-80 నె 403 రు 1-22 నె 383/2 0-17 ట్లు కోరు మెట్ట సర్వే నె 516 రు య. 3-65 ట్లు సర్వే నె 557 రు య. 1-44 ట్లు నె 331/2 రు 0-83 ట్లు నె 331/3 రు య. 1-95 ట్లు నె 371 రు య 3-16 ట్లు నె 368/1 రు య 0-43 ట్లు సర్వే నె 361 రు య 0-27 ట్లు యీ భూమికి పాలుదల అయ్యే దానిన్ని ఈ ఆస్తిని నెల్లూరు జిల్లాకోర్టువద్ద బహిరంగమైన వేలం 5-11-45 తేదిన వేయబడును. కావలసినవారువచ్చి పాటలు పెట్టుకోవచ్చును.

రేవూరు వెంకటగోవిందరావు, వాది-వకీలు.

కనిగిరి ప్రిన్సిపల్ డి॥ ము॥ కోర్టులో

స్మాలు 211/1945

వాది: పూటుకూరి వెంకటసుబ్బమ్మ

ప్రతివాదులు: 1 గద్దం బాలయ్య, 2. దుద్దుకూరి గోపాలు, నాయుడుపాళెం.

వాది భర్త పూటుకూరి బాలగురవయ్య పేరటికి మీలో 1 వ నవరు 12-10-1941 తేదిన వ్రాయించి యిచ్చిన వాగు ధాన్యము లెఖసబట్టి 10-5-1942 తేదివి 1 వ నవరు చెల్లు యిచ్చినదిపోను నిల్వ మొత్తమునకు ధాన్యం క్రయం 200—0—9 లకు మీలో 1 వ నవరుమీపను. 1 వ నవరుతో జాయింటుగా వుంటు వున్న 2 వ నవరు మీదను బాలగురవయ్య చనిపోయినందున వారి భార్య వాది దావాచేయున్నందుకు మీకు నోటీసుకుగాను 28—9—45 తేదికి వాయిదా వేశియున్నారు. ఆరోజునమీరు కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను.

కనిగిరి 2—9—45 } పీసుపర్తి వెంకటసుబ్బయ్యగుప్త బి.ఏ.బి.ఎల్. అడ్వొకేట్.

కనిగిరి అడిషనల్ డి॥ ము॥ కోర్టులో

స్మాలు 428/1942

వాదులు: 1. యిన్నమూరి కొండయ్య 2. అ. సుబ్రమూర్తి వగైరాలు

ప్రతివాదులు: 1. అరటిపాముల రోశయ్య 2. అ. చిన రోశయ్య

ప్రతివాదులకు ఇందువల్ల తెలియచేయునది ఏమనగా. మీమీద డిక్రీపొందిన యిన్నమూరి కొండయ్య చనిపోయినారు. ఆయనకు (2) అ. సుబ్రమూర్తి (3) అ. యల్లయ్య, (4) అ. సత్యనారాయణ. 3.4 మైనర్లు అయినందున గార్డియను అన్న 2 వ నవరు (5) అ. మహాలక్ష్మమ్మ అనువారలు అవిభక్త కొమారులున్ను 5 వ నవరు భార్యయున్ను అయినందున వారిని 2 నుంచి 5 వాదులుగా డిక్రీలో చేర్చుటకు వాదు పిటీషను దాఖలుచేసి మీరాలూకు స్థిరాస్తిని జప్తి చేయించినందుకు మీకు నోటీసుకుగాను 24—9—45 తేదికి వాయిదావేశియున్నారు. వారిని వాదులుగా చేర్చుకొనుటకు మీకు యేమైనా ఆక్షేపణలు వున్నయెడల ఆరోజున మీరు కోర్టులో తెలుపుకోనవలెను.

కనిగిరి 2—9—45 } పీసుపర్తి వెంకటసుబ్బయ్యగుప్త బి.ఏ.బి.యల్. అడ్వొకేటు.

జమీన్ రైతు

7—9—45 :: శుక్రవారం

పాకిస్థాన్‌పై ఆటంబాంబు

స్వయంనిర్ణయసూత్రానికి అణుమాత్రం భంగంకలగదు. కాని పాకిస్థాన్‌నిర్మాణంకల్ల. ఇదీ నెహ్రూధోరణి. అదేమంటే ఆటంబాంబు తెచ్చి దానిపై విసురుతాడు. ఆటంబాంబువచ్చి, లోకమంతా ఏకమైతే, రాజ్యంలో రాజ్యం, దేశంలో ప్రత్యేక దేశం, ప్రభుత్వంలో ప్రత్యేక ప్రభుత్వం స్థాపించేందుకు ఎవరంగీకరిస్తారు? మీకేం పిచ్చి గనకపట్టిందా?మతిచెడిందటర్రా? అని ఆయన వితర్కించేసరికి ఎదురు చెప్పడానికి ఎవరికీ గుండెలేదే? పాకిస్థానీయ వాతావరణంతో అతిరథులై, మహారథులై ప్రభవించినవారేరీ?

నెహ్రూ తీసినదెబ్బకే లీగ్‌వర్గం తాళజాలకవుంటే, అసఫాలీసాహెబ్ ఇంకో పోటు పొడిచాడు. పాకిస్తానమంటే ఏమిటో ఎరుగుదురా? ప్రత్యేక రాజ్యానికి కావల్సిన సైన్యపు ఖర్చు, ఇతర తంతుకంతా అయ్యేవ్యయమెంతనుకున్నారు? భోగభాగ్యాలు వదలుకుని పట్టం కట్టుకుందామా? ఇంతకన్న వెర్రివాండ్లెవరైనాగలరా? అని అసఫాలీ హెచ్చరిక.

రాజాజీ, కమ్యూనిస్టుల కుతర్కమే పాకిస్థానీయానికి ఇంతప్రాముఖ్యం తెచ్చింది. రాజ్యంలో రాజ్యం తగదు. ఒక రాజ్యంలోని ఏభాగమైనా కావలిస్తే ప్రక్కనున్నరాజ్యంలో కలియవచ్చును. అప్పుడాభాగం రెండవరాజ్యంతో కలిసిపోతుంది. అంతేగాని మొదటిరాజ్యంలోనే ప్రత్యేక సర్కారు హుకుం చలామణీకావడం అసంభవం.

ఇదిట్లావుండగా మాస్కో-నుంచి మూల్గేనక్క మీదతాటికాయపడింది. 'న్యూటైమ్స్' (పూర్వపు 'వార్ అండ్ వర్కింగ్‌క్లాస్')నేటి స్టాలిన్ ఆంగ్ల వాణిఅన్నది: 'పాకిస్తాన్ కోర్కె ప్రజల కోరిక కాదు. ప్రజాసామ్యవాదులకోరికకూడా కాదు.'

అంటే స్వార్థపరులు, పేచీకోరులు, ఆటంకరాజకీయములచే నిరాటంక నాయకత్వము సాగింపనెంచు నాయకమ్మన్యులు తెచ్చిపెట్టిన గోలేకాని అన్యంకాదనిగదా అభిప్రాయం? మరి ఇక్కడి మాస్కో-మానసపుత్రులవైఖరి ఈమాస్కోపత్రిక దృష్ట్యా ఖండింపదగినదేకదా।

స్వయంనిర్ణయసూత్రం పాకిస్తాన్ వాదానికి ఆధారంకాదని తేల్చినందుకు నెహ్రూజీకి భారతజాతి నిండు మనస్సుతో నమోవాకము అర్పిస్తున్నది. ఆధునికయుగంలో కులం మతం ముఖ్యంకావు. కుల, మత, జాతులన్నిటికిగల అవసరములు, వాటిని పొందుటకై అందరు కలిసిచేసే కృషి ముఖ్యములు. అవే నవ్యయుగ రాజకీయ నిర్మాణములకన్నిటికీ పునాదులు. ప్రజారాజ్యములకు అవే మూలాధారములు. వాటిని పెరలించజాలువారిని హద్దులో వుంచడం అత్యవసరం. తికమకలు మాని, కుయుక్తులు, కుతంత్రములు మాని జాతీయశక్తులన్నీ కలిసి స్వరాజ్య సర్వప్రజారాజ్యసౌధమును నిర్మించుటకై పూనుకోవలసిన అవసరం ఎంతైనావున్నది.

అమెరికన్ స్వరాజ్యనిర్మాతలలో ముఖ్యుడగు బెంజమిన్ ఫ్రాంక్లిన్ హితోపదేశం ఇక్కడ సందర్భ శుద్ధిగలదని మా మతం: 'కలిసి వుండండి, విడిపడితిరా, మీకు మూడిందే' మనం ఒక లోకశక్తి కావలెనని కుతూహలపడేటపుడు అందరంకలిసి ఏక ప్రజారాజ్య పునాదులను గట్టిపరచడం మంచిదిగదా।

పత్రికల బాధ్యతలు

జర్నలిజం పవిత్రమైన వృత్తి

స్వార్థపరత్వమునకు తావులేదు

—రచయిత



శ్రీ ఖాసా సుబ్బారావు

వార్తాసేకరణ ప్రచురణలో పవిత్రమైన ఆదర్శములుగావి యుండరాదు. పరి పత్రికకరమైన పర్యాయముగుపరచరాదు. మనపత్రికలు అడ్వర్‌టైజ్‌మెంట్లమీద వచ్చే డబ్బుపై ఆధారపడి యుండవలసినంతకాలం, అడ్వర్‌టయిజర్లకు అప్రీతికరములు వ్రాయటానికిసాహసింపజాలవు "హరిజన"లాంటి వారపత్రిక మినహాయిస్తే, ఒకేఒక అమెరికా దినపత్రిక మాత్రం వుంది అడ్వర్‌టైజ్‌మెంట్లపై ఆధారపడకుండా.

ఇక మన పత్రికల మన సత్వమే ఆలోకనీయు. ప్రతివిషయముగురించి సంక్షిప్తంగా ప్రకటించాలనే భ్రమలో, స్థానిక అధిపతి అను మిషతో, అప్రాధాన్యమైన చెత్తకుగూడ పత్రికలో స్థానం చేకూర్చుతున్నారు. ఇదే "పారిష్‌పంప్ మనస్తత్వం" ఇది పోవలసిందల్లా దినదినాభివృద్ధిచెందటం విచారకరం.

పత్రికలో ప్రధానస్థాన మలంకరించగల వార్తను పరి. చెత్తను బుట్టదాఖలుచేయగల సమర్థుడగు జర్నలిస్టుఅతనియుత్త బంగారంకంటె పత్రికకువిలువ చేస్తారు. ఒకానొకవార్త ఎందరు ఎక్కువమందిని కదిలించగలిగేదిగవుంటే అంత ఎక్కువప్రాధాన్యత వహిస్తుంటుంది.

ఇక పత్రికలో నిత్యసమస్యల గురించి, శాస్త్రీయ చర్చలు జరుపుటద్వారా ప్రజాభిప్రాయాన్ని ప్రేరేపించవచ్చునమో/రాం. ఎంతటి అభిప్రాయమైననూ స్థిరమైనదనజాలం. నిన్నటి ధర్మమన్నము ఈనాడు నిరుపయోగమైనది గావచ్చు. కాబట్టి పత్రికా నిర్వాహకులు తమ మనసులను, ఆలోచనలను సర్వదా తెరచియుంచాలనేగాని, ద్వారంమూసి బంద్‌చేయరాదు.

జర్నలిస్టులు

పత్రికలు ధనికవర్గంచేతుల్లోకి పోవడంతో, మేనేజింగ్ ఎడిటర్ అంటు బయలుదేరారు. సంపాదకవర్గమంతా మేనేజిమెంటు డిపార్టుమెంటు కనుసన్నల మెలగవలసివస్తూంది. ఈస్థితి బ్రిటన్‌లోనూ 1907 పూర్వంలో వుంటుండేది. 'సిత్తుకాకపోతే పీలాత ఇంకోరు' అనేరీతిలో మేనేజర్లు, ప్రొప్రయిటర్లు ఉన్న రోజులవి. ఆకాలంలోనే జర్నలిస్టుల జాతీయసంఘ

—కొరవ సి.వ పేజీలో

లోకాభిరామాయణం

ఏవరా తుచ్ఛుడు సుభాష చంద్రబోసును జపాన్ ఏజంటన్నది? ఇటు తిరిగి మాట్లాడమను:

"........జపాన్ తనకూ, ఆసియాకు కీర్తికరమైన పనులు అనేకంచేసింది. ఈ శతాబ్దారంభంలో దాని జాగృతి మన ఖండంలో గొప్ప సంచలనం కలిగించింది. దూరప్రాచ్యంలో శ్వేతముఖుని ప్రతిష్ఠను పటాపంచలుజేసింది. మిలిటరీ, ఆర్థిక రంగములందు పాశ్చాత్య సామ్రాజ్యవాదులపై దెబ్బతీసింది। స్వసంరక్షణకై వారు పెనుగులాడేటట్లు చేసింది. దూరప్రాచ్యంనుండి పాశ్చాత్యరాజ్యాలను తరిమివేయ నిశ్చయించింది. తన ఆసియాజాతీయతను సగర్వంగా ప్రకటించుకుంటుంది. తనప్రతిష్ఠకు ఇంచుకంతకొరవగల్గినా ఒప్పుకోదు. అంతే, అట్లనేవుండాలె."

అట్లని జపానీ సామ్రాజ్యవాదం క్షంతవ్యమా? కానేకాదు. ముమ్మాటికీకాదు.

"సామ్రాజ్యవాదం లేకుండా అదంతా జపాన్ చేసివుండరాదా? చరిత్రప్రసిద్ధిగల్గిన ప్రాచీన నాగరిక దేశం, సాటి ఆసియాజాతి, గొప్పదేశంఅయిన చైనామీదకు దుమికి, దానిని అవమానపరచకుండా జపాన్ ప్రవర్తించలేకపోయిందా?

"జపాన్ సాధించిన ఘనకార్యములు ఎంత ప్రశంసనీయమైనవే కానీయండి. ఈనాడు చైనా ఆర్తనాదం మన చెవులంసోకి, మన హృదయం చైనాతోబాటు పరితపిస్తున్నది.

"చైనా సజీవంగా వుండవలెను అభివృద్ధిచెందవలెను చైనా అభ్యున్నతికేగాక, మానవ కల్యాణానికీ అది అవసరం. ప్రస్తుత సంక్షుభిత సమరంలోనుంచి యువిచరిత కదనవలెనే చైనా పునరుద్భవించింది, దేదీప్యమానంగా వెలుగాలి!"

—సుభాషచంద్రబోస్ 'ఓరియంట్' కలకత్తా 19 సెప్టెంబర్ 1937.

అట్లయితే మన బంధవిముక్తికి బోసుగారు చూపించిన మార్గమేమిటిది? వినండి:

"దూరప్రాచ్యంలోజరిగే ఈసమరం మనకునేర్పే గుణపాఠం ఏమనగా-మనమొక నవయుగారంభంలో వున్నాము. అన్నివిధములా మన జాతీయప్రతిపత్తిని మనం పరిపూర్ణంగా పొందవలెను.

"అయితే అది ఇతరజాతులను పీడించికాదు. సామ్రాజ్యవాదంతో కేవల స్వార్థచింతతోకూడిన దురాశాపూరిత దురాక్రమణ పద్ధతిద్వారాకాదు."

చరిత్రాత్మకమైన అగస్టుతీర్మానపు సందేశం ఇదేగదా? పతే బోస్ సామ్రాజ్యవాదియగు జపాన్‌లో ఎందుకు ఆశ్రయించెను? ఈప్రశ్నకు సమాధానం గతవారం 'జమీన్‌రైతు'లో ప్రకటించిన బోస్ సంస్మరణ వ్యాసం (కర్త: యూసఫ్ మెహరాలీ, అఖిల భారత కాంగ్రెస్‌సోషలిస్టుపార్టీ నాయకులలో ఒకరు) ఈయగలదు.

కమ్యూనిస్టులపై ద్వేషంతో సోషలిజమునుసైతం నిందిస్తున్నారు—అని 'ప్రజాశక్తి' వివరీత వ్యాఖ్యానాలే కాకుండా, సభ్యులయిన కొందరు విమర్శిస్తున్నారు.

ఈవిమర్శలో సత్యమెంతవుందో మాకు ప్రస్తుతం దురూహ్యం. కాని ఒక సంగతి స్పష్టం చేయదలచుకున్నాము. దేశభక్తులకు, కాంగ్రెస్ వాదులకు, కాంగ్రెస్ సోషలిస్టులకు, రంగాగారికీ ఇంకా తదితరులకూ కమ్యూనిస్టులపై కోపం. వారు ప్రబోధించే కమ్యూనిజం మనకు సరిపడదనికాదు.

కమ్యూనిస్టులు అతి విప్లవకారులవలె నటించి, మంచిసమయంలో నమ్మేటపుట్టిముంచి దేశద్రోహం చేసినారు. అందుచేతనే వారిపై అందరికీ ఇంత ద్వేషం. శత్రువర్గంలోచేరి నన్ను హింసించిన నరాధమునిపై నాకు ద్వేషం లేకుండా ఎట్లా వుంటుంది? అట్టివానిని ద్వేషించడం నామతం. వానిని ద్వేషించనిది

—కొరవ సి.వ పేజీలో,

లోకాభి రామాయణం

(4-వ పేజీ తరువాయి)

అడుగునాకు ముందుకుపడదు—నాటింపు ద్వేషించిన స్టాలిన్ పోల్షర్లకు అడుగు ముందుకు పడనట్లుగానే.

ఇక మార్క్సిస్టు కమ్యూనిజంసంగతి: ఈనాడు సోషలిజం ప్రధానసూత్రాలను కాదనే దెంగళప్ప ఎవరూ లేరు. కాకుంటే దానిని ఇంకో పేరున పిలుస్తానంటే పిల్వనీ. నేటి ప్రపంచసమస్య సోషలిజం కావలెనా, వద్దా అనికాదు. ఆర్థిక, రాజకీయ జీవన సర్వస్వం కేవలం ఒక పార్టీయత్తం కాక విలంగా ప్రజాయత్తం అయ్యేమార్గం ఏమిటి? స్టాలిన్ అవలంబించిన మార్గంకన్నా వేరైన మార్గాన్నొకదానిని అనుసరించి, అంతకన్న మేలిమిగా, సులభంగా అందరికీ భోగభాగ్యాలను పంచేమార్గంలేదా? అని అన్వేషణ ఆరంభమైంది.

మనకు మనువు గ్రామభూమి. అంతా దాయింటు పెత్తాక్రింద వుండెనని శిలాశాసనముల సాక్ష్యంతో ఆంధ్రకేసరి వ్రాసెనే, దానినేమంటారు? అందుచేత కమ్యూనిజం మనకుకొత్తది కాదంటాడాయన. ఆయన ధోరణిని సూక్ష్మంగా పరిశీలించండి. కమ్యూనిజం మనకు కొత్తదికాదంటే, అది మనకు జాతీయమైనది, అవసరమైనదేనని భావంకాదా? 'మార్క్సు కమ్యూనిజం' అనగా ఇక్కడి కాంగ్రేస్సు చరిత్ర భూగోళం ఏదీ తెలియని కుకమ్యూనిస్టులంగం రంగనిర్ధ్వనిగా రొదపెట్టే స్టాలిన్ స్తోత్రం సూత్రావళి యనుకు పరిపడదు. అంతే.

ప్రాపంచిక నడవడిలో అభ్యుదయమార్గాన కడపటి మాట కార్ల్‌మార్క్సుదికాదని గుర్తెరుగవలెను. నవయుగనిర్మాణంకు రష్యాలోజరిగిన మహావిప్లవం ప్రత్యేక సోపానంమాత్రమేనని తెలియవలెను. విప్లవానంతరం అనించిన అనభ్యుదయకరమగు విషాద సంఘటనలు మనల్ని కాపురుషుల చేయరాదు. మధ్యలో తలయెత్తిన అనభ్యుదయ చరితులను రూపుమాపించి, తిరిగి నూత్నకోటలతో సోషలిజంపంథా విరాజిల్లవలెనని మనం ఆశించవలెను, అందుకై నిరంతరం కృషిచేయవలెను.

—

పత్రికల బాధ్యతలు

(4-వ పేజీ తరువాయి)

మను ట్రేడ్ యూనియన్ వర్తకులపై నెలకొల్పి, జర్నలిస్టుల అభివృద్ధికి పాటుబడ నారంభించారు. వారు వెయ్యిమందితో ప్రారంభమైన ఆవంటం, యజమానుల క్రోధమునకు గురియౌతూవచ్చినా, క్రమంగా వృద్ధిచెంది 1942 నాటికే 8 వేల సభ్యత్వంతో అందరు ప్రముఖ జర్నలిస్టుల సభ్యత్వమునర్జించి విరాజిల్లుతోన్నది.

'ఎవరికి వారే యమునాతీరే' అనే ధోరణిలో వున్న జర్నలిస్టులందరిలో సంఘీభావంకుదిర్చి, జర్నలిస్టుల జీతాలవిషయంలో దుర్వ్యాయ మంతం కావాలనే ఆందోళన ప్రారంభించారు.

జర్నలిస్టులను, ప్రింటర్లను, ప్రూఫరీడర్లవారిని వేర్వేరు సంఘాలుగా ఆర్గనైజ్‌చేసి, సమిష్టి శక్తితో పోరాటవారంభించారు. యజమానులు కొండదిగి రాక తప్పిందికాదు. జర్నలిస్టుల సంఘకృషి ఫలితంగా జీతాలు పదిరెట్లు పెరిగాయి.

జీతాలు పెంచుకోవటమే వారి ఆశయంగాదు. జర్నలిజం ఒక పవిత్రమైన వృత్తిగా పరిగణించం దావంభుం, అందు జర్నలిజమును జీవితవృత్తిగా పరిగణించువారికే సభ్యత్వం లభిస్తుంది.

దాని ఆశయాలు: జీతాల అభివృద్ధి, ఉద్యోగ భద్రత, పనిచేయు కాలపరిమితి వగైరా విషయములతో పాటువరుల సోగార, జర్నలిస్టుల ఉద్యోగ నియమాలను, నైతికవిధులనుగూడ నిర్ణయించుట, దుర్నీతి, విధి నిర్వహణకు వెనుకాడుట జర్నలిస్టులకు తగదని హెచ్చరించింది. ఇది యజమానుల సంతృప్తిపరచుటకు విధించబడిన నియమముగాదు. జర్నలిస్టుసంఘం జర్నలిజముయొక్క గౌరవ మర్యాదల కాపాడుకొనుటకై తనకుగా తానే విధించిన షరతు.

జర్నలిస్టులు తమసంఘానికి, యజమానికిగూడ విశ్వసనీయులై వ్యవహరించాల. యజమానులు జర్నలిస్టు సంఘకోర్కెల సంతృప్తిపరస్తూ, ట్రేడ్‌యూనియన్ మాత్రముల పాటించుచున్నంతకాలం, జర్నలిస్టులు యజమానులతో ఘర్షణకు దిగవలసిన అవసరం యేర్పడదుగదా!

జర్నలిస్టు సంఘసభ్యుడు తనకు, తనవృత్తికి, సంఘానికి, తనపత్రికకు అపకీర్తితెచ్చే పనులు చేయరాదు. ఏ జర్నలిస్టుగానీ అధర్మమార్గ మవలంబించి, ప్రమోషన్ వగైరాలు పొందుట తగదని హెచ్చరించింది. సాటి జర్నలిస్టుల ఆదాయంలో కమిషన్‌కు దెబ్బతీయరాదు. గ్రంథచౌర్యమువలెనే, సాటి జర్నలిస్టుల వ్యాసభాగములను చౌర్యంచేయుటం తగదు.

జర్నలిస్టులు తమ విరామకాలమును వ్యాపారాత్మకకృషికి వినియోగించుకోవచ్చు. కాని సాటి జర్నలిస్టు 'నిరుద్యోగి' ఆదాయమును మ్రింగివేయు పనికిమాత్రం గడంగరాదు.

ప్రతి జర్నలిస్టుగూడ తను పైవారినుంచి ఏవిధమైన మర్యాద, మన్నన నాశించునో, తనక్రింది వారికి తానును అట్టిమర్యాద, మన్ననలనే ఒసంగవలెనుసుమా! అంతమాత్రం ఉద్యోగవలమనేది జర్నలిస్టు వృత్తికే అరామదరూరంలో వుండాల.

ఇలాంటి స్వయంకృత నియమాలతో బ్రిటన్‌లోని జర్నలిస్టు యూనియన్ పనిచేయువారంభించి జర్నలిస్టు ఉన్నతశిఖరము నందుకొంటూన్నది.

ఇలాంటి సంస్థనే యిక్కడకూడా యేర్పరచి, జర్నలిస్టుల అభివృద్ధికి, జర్నలిజం అభివృద్ధికిగూడా కృషిచేయుటం మనందరి ధర్మము.

(బెజవాడలో జరిగిన ఆంధ్రరాష్ట్ర పత్రికా సంపాదకసభ అధ్యక్షోపన్యాస భాగం.)

—

కుష్ఠు, బొల్లి
వగైరా మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు. గ్యారంటీచికిత్స, క్యాటలాగు ఉచితము, బి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో., (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా.

క్రియ
గంటలో వీర్యవృద్ధిగలిగించు దివ్యౌషధము

పక్షవాతమునకు-
PARALYSIS CURE (Regd)
మా మందు అమోఘంగా పనిచేస్తుంది. అవ్యాధి బాధనుండి మిమ్ముల విముక్తులచేస్తుంది. దిగులు పడవసరంలేదు. వారం మందు రు 7-0-0.
డాక్టరు బొమ్మా కేశవులు
(పక్షవాత స్పెషలిస్టు) పంటపేట - నెల్లూరు.

డాక్టర్ పెంచల్స్
చర్మరంజన్
(రిజిస్టర్డ్)
చర్మరోగములకు
చర్మరంజన్ డిపో నెల్లూరు

నెల్లూరులో గొప్ప వస్త్రాలయం.
శ్రీ
దివాకర స్టోర్స్
ట్రంకురోడ్డు, : : నెల్లూరు.

ఈశ్వర్సు
రత్నపురుష లేహ్యాం
బలము,యౌవనముకు
(అన్నిషాపులలోను)

ది న్యూ ఇండియా అష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.

హెడ్‌ఆఫీసు - బొంబాయి

జీవిత, అగ్ని, నావిక, ప్రమాద భీమాలు.

అధ్యక్షులు: సర్ చునిలాల్ వి. మెహతాగారు
ఉపాధ్యక్షులు: జె. ఆర్. డి. టాటాగారు

జీవిత భీమాకు సంబంధించిన లెక్కలు.

1944 లో క్రొత్త వ్యాపారం	6 కోట్లకు మించినది.
1944 డిసెంబరు 31 నాటికి మొత్తంవ్యాపారం....	21 ,,

కంపెనీ ఆర్థిక సంఖ్యలు.

చెల్లించబడిన పెట్టుబడి	రు. 71,21,055.
మొత్తం ఫండ్సు	6 కోట్లకు మించినది.
మొత్తం ఆస్తి	8 కోట్లు మిగులు.
ఆరంభంనుంచి చెల్లించబడిన ప్రీమియముల మొత్తం	22 కోట్లకు పైన
మొత్తం చెల్లించబడిన క్లెయిములు	11 కోట్లకు మించినది.

ఇన్స్యూర్ చేయుటానికి, ఏజన్సీ తీసుకోటానికి, యిదే ఉత్తమమైన భీమాసంస్థ

— వివరాలకు —

వై. బి. రెడ్డి
ఏజన్సీల ఇన్‌స్పెక్టరు
(గుంటూరు - నెల్లూరు జిల్లాలకు)
గాంధిపేట — నెల్లూరు.

కె గణపతి
బ్రాంచి మేనేజరు
4, ... పేట
మద్రాసు.

సాకరియా సుగంధ వక్కపొడి
మంచి పనివారలచే తయారు చేయబడినది.
ది సాకరియా పెర్ఫ్యూమరీ డిపో,
201 గ్రంగిపీధి-నెల్లూరు.

కల్పాశ్రమము - నెల్లూరు.

మహా త్రిఫలాది తైలము
రక్తపోటు, నిద్రాభంగము, శిరోభ్రమ, మనో దౌర్బల్యము,
ప్రొప్రైటర్స్:— సి. ఆర్. గోపాల్ బ్రదర్సు,
(లంకపేట్లు – నెల్లూరు.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)
పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును
డాక్టర్ పిళ్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్,
11, దక్షిణమాడవీధి, మైలాపూరు, మదరాసు.
కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణికోవిల, తూర్పువీధి.
తిరుచినాపల్లి బ్రాంచి: 16, ఫుగళియపిళ్లేవీధి, తెప్పకుళం. P. O.
అన్ని మందుల షాపులలోను దొరకును.

కామినియా నూనె (రిజిష్టర్డు)
శిరోజములకు, మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె.

వెంట్రుకలు రాలిపోవుటను నివారించును. తలను, మెదడును చల్లపరచి, వెంట్రుకల మొదళ్లను గట్టిపరచును. శిరోజములకు అందమును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.

ఓటో దిల్ బహార్ (రిజిష్టర్డు)

ఆకర్షణీయమును ప్రజానురంజకమునగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరును మీ సహవాసులును ఆనందమునొందుడు.
సువాసన నొసగుటయందు అసమాన ప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీవాసన ద్రవ్యమును కొన్నిబొట్లు మీ దేరుమాలుపై చల్లుకొనినచో చుట్టు ప్రక్కనెల్లెడల ఘుమ ఘుమ మనోహర వాసనను వెదజల్లును.
శుభ్రమైన అత్యుత్తమమైన సబ్బులు.
Sole Agents: Anglo-Indian Drug & Chemical Co., BOMBAY 2

Helth is welth & How to obtain it?
TRY A TIN OF
HANUMAN RING WORM OINTMENT
BEST FOR ALL SKIN TROUBLES
హనుమాన్ తామరమందు
చర్మవ్యాధుల బాధనుండి అనేకమందినికాపాడినది
యెటువంటిమొండితామరలనయినను పోగొట్టమరలరానివ్వదు
MFD BY H.R.O.DEPOT NELLORE

కాంగ్రెస్ ప్రతిష్ఠ కాపాడండి

గుంటూరుజిల్లాలో ఆచార్య రంగాగారి పర్యటన

గుంటూరుజిల్లాలో ఆచార్యరంగాగారు 10-17 తేదులందు పర్యటనచేస్తారు. ఆయా ప్రాంతాలలో బహిరంగసభలకు వేలకొద్ది రైతులు రావటమేగాక కృష్ణమో వటమో రైతుకాంగ్రెస్ నిధికి విరాళము లొసంగవలెనని జిల్లా కిసాన్‌కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అంచె జగన్మోహనరావుగారి విజ్ఞప్తి.

నందిగామతాలూకా రైతుకాంగ్రెస్ కార్యవర్గం దమ్మాలపాటి వెంకటప్పయ్యగారి అధ్యక్షతన సమావేశమై సంఘ కార్యక్రమం చురుకుగా సాగుటకు గాను సంకాయలపాటి వెంకటేశ్వరరావుగారిని ఆర్గనైజర్‌గా నియమించారు.

కాంగ్రెస్ ప్రతిష్ఠ:

వేటపాలెంగ్రామంలో 24 తేది జాతీయపతాక ప్రతిష్ఠాపన జరుపుచు గుంటూరుజిల్లా విద్యార్థి కాంగ్రెస్ మాజీ కార్యదర్శి కోగంటి వెంకట్రామయ్యగారు "భారత దేశంలోని అన్నివర్గాలకునూ, ఏకైక జండాయగు జాతీయపతాకచ్ఛాయలక్రిందకే అందరూవచ్చి కాంగ్రెస్‌ప్రతిష్ఠను కాపాడండ"ని విజ్ఞప్తిచేశారు.

కృష్ణాజిల్లాలో అపూర్వమైన జాతీయ రాజకీయ సంచలనం బయలుదేరింది. దీనికి ప్రకాశంపంతులుగారి పర్యటన మరింత దోహద మొసంగింది. గుడివాడలో (ఇదిఒకప్పుడు యర్రజెండాలకు కంచుకోట అనుకొనబడేది) ప్రకాశంగారికి జరిగిన సన్మాన కోలాహలం కలకాలం మరపురానిది. ఆ ఉత్సవంలో ప్రజలాదరించిన క్రమశిక్షణ, కాంగ్రెస్‌వల్ల చూపిన అపారభక్తి, గౌరవములు కమ్యూనిస్టులకు కళ్లకుకట్టినట్లయింది.

ఇక బెజవాడకు ఆంధ్రా మాస్కో అని ముద్దుపేరు పెట్టుకొన్నారని కాశేశ్వరరావుగారన్నారుగదా: ఆ తాలూకాలో ఎక్కడచూచినా కాంగ్రెస్ కీర్తికాంత జాతీయ పతాక రెపరెపలే. కొండపల్లి ఫిర్కాలో తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు సుంకర సుబ్బారావుగారు గుంటుపల్లి, ఇబ్రహీంపట్నం, మూలిపాడు, వెలగలేరు, కొండపల్లి వగైరా గ్రామాలలో గతమాసమందు పర్యటనచేసి, గ్రామ కాంగ్రెస్ సమితుల నిర్మాణాన్ని చేసి, ఫిర్కా కాంగ్రెస్‌సభను కొండపల్లిలో 25 తేది జరిపినపుడు అనేక గ్రామాలనుండి 80 మందికి పైగా కాంగ్రెస్ పర్కర్లు, ప్రతినిధులు విచ్చేసి, నెలకు వారంరోజులపాటైన గ్రామాలలో సంచారంచేసి, కాంగ్రెస్ ఆశయాంను ప్రచారపరచుటకు దీక్షగైకొన్నారు. శ్రీ కనగవరపు సుబ్బయ్య కోగంటి జగన్నాధరావుగారలు సంయుక్త కార్యదర్శులుగా ఎన్నుకొన్నారు.

త్రువుర తాలూకా సత్యవాడగ్రామంలో యువకాంగ్రెస్ ఏర్పాటైంది. సూర్యనారాయణరాజు అధ్యక్షులు. బలరామరాజు కార్యదర్శి.

మోర్తగ్రామంలో ప్రకాశంపంతులుగారి పర్యటన సందర్భమున 77 జతల ఎద్దులబండిమీద ఉత్సవం జరిగింది. మోర్తలో 225 రూ. లు. సత్యవాడలో 116 రూ లు. ప్రకాశంనిధికి కానుకలొసంగబడ్డాయి.

పెలూరుపట్టణ కూరగాయవర్తకసమాస్త్రాలు కాంగ్రెస్‌వర్కర్ పెదపాటి పుల్లయ్యగారి అధ్యక్షతన సమావేశమై రొప్పాల సత్యనారాయణను అధ్యక్షులుగను, దొండా నారాయణమూర్తిని కార్యదర్శిగను ఎన్నుకొన్నారు.

ఇరుసులపాడులో దర్జీకాంగ్రెస్ ఏర్పాటైంది. ఈ విధంగా ప్రతి వృత్తిసంఘం జాతీయతత్పరతను ప్రకటిస్తుండటం అవసరంగదా:

రేపల్లెతాలూకా పమిడిమర్రు గ్రామంలో యువకాంగ్రెస్‌నేర్పాటుచేసుకున్నారు. కొత్తపల్లి రాఘవయ్య అధ్యక్షులు. వల్లభనేని సత్యనారాయణ కార్యదర్శి. తాలూకా కార్యదర్శి యార్లగడ్డ సీతారామయ్య, బొబ్బా సత్యనారాయణగారలు గ్రామాలలో యువకాంగ్రెస్‌ప్రబోధంచేస్తున్నారు.

విద్యార్థికాంగ్రెస్

గుంటూరు హిందూకాలేజి, హైస్కూలు విద్యార్థి కాంగ్రెస్ ద్వితీయ వార్షికోత్సవం యస్. మల్లికార్జునరావుగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ యజ్ఞేశ్వరశర్మ ప్రారంభోపన్యాసం చేశారు. సెంటేషన్‌లో పనిచేసే జి. వెంకటరావు, టి. కోటేశ్వరరావు, వి. నరసింహారావు, యం. నారాయణ, టి. కోటేశ్వరరావుగారలు దాని తప్పుడువిధానాన్ని నిరసించి, విద్యార్థికాంగ్రెసే విద్యార్థుల ఏకైక జాతీయసంస్థయని గుర్తించి, సెంటేషన్‌కు తిలోదకాలిచ్చి, విద్యార్థికాంగ్రెస్‌లో చేరారు.

నరసింగ్ విద్యార్థికాంగ్రెస్‌కు టి. వెంకటేశ్వరరావును అధ్యక్షులుగను, కోటేశ్వరరావును కార్యదర్శిగను, జి. బ్రహ్మయ్యను సహాయ కార్యదర్శిగను ఎన్నుకొన్నారు.

అఖిలభారత విద్యార్థికాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ రవీంద్రవర్మ అధ్యక్షతన 25, 26 తేదిలందు, కృష్ణాజిల్లా విద్యార్థికాంగ్రెస్ మహాసభ బెజవాడలో జయప్రదంగా జరిగింది.

పెదకూరపాడు లో జవాదసుందరశర్మగారు వెళ్ళి అక్కడ బహిరంగసభలో "నేటి రాజకీయపరిస్థితి. కాంగ్రెస్ వ్యక్తిత్వం. వివిధపార్టీల విపరీతవైఖరి" గురించి ఉపన్యసించారు.

ప్రొద్దుటూరు విద్యార్థికాంగ్రెసు సభ్యులు 400 మంది శ్రీ అంగర సోమశేఖరరావుగారి అధ్యక్షతన 27 తేది సభచేశారు. శ్రీ జి. యల్. నాయుడుగారు విద్యార్థి ఉద్యమంగురించి ఉపన్యసించారు. సిమ్మల యన్. రామశాస్త్రిని అధ్యక్షులుగను, దుగ్గ ప్రసాదరావును కార్యదర్శిగను ఎన్నుకొన్నారు.

స్కూలుతెరచి మూడుమాసాలైనను పుస్తకాలు లభించలేదు. కాబట్టి స్కూల్‌ఫైనల్‌విద్యార్థుల పాఠములు తగ్గించాలని యూనివర్శిటీని కోరారు. తెలుగు పండితుని యింతవరకు నియమించక పోవుటను నిరసిస్తూ, వెంటనే తెలుగుపండితుని నియమించాలని కోరుచు తీర్మానించారు.

పునాదిపాడు విద్యార్థికాంగ్రెస్ వార్షికోత్సవం 31 తేది కానరనేని జనార్దనరావుగారి అధ్యక్షతన జరిగింది. గాంధి, నెహ్రూ పటములను 5 జతల యెడ్లబండిలో వూరేగింపుచేశారు. పాతూరి వెంకటేశ్వరరావుగారు పతాకోత్సవం జరిపినపిమ్మట అఖిలభారత విద్యార్థికాంగ్రెస్ సహాయకార్యదర్శి ఎస్. వి. ఎస్. ప్రసాద్‌గారు ప్రారంభోపన్యాస మొసంగిరి. గత రెండుసంవత్సరాలం కృషినిగురించి పిడికిటి విష్ణువర్ధనరావుగారు రిపోర్టు చదివినమీదట భూపతి, వర్మ, భాస్కరరావు, వెంకట్రావుగారలున్నూ ఉపన్యసించారు.

నె. జిల్లా విద్యార్థికాంగ్రెస్

నెల్లూరుజిల్లా విద్యార్థికాంగ్రెస్‌మహాసభజాతీయ మైదానికసభలు ఈనెల 29, 30 తేదులందు నెల్లూరులో జరుపుటకు నిశ్చయించబడింది. గోపాలురెడ్డి రవీంద్రవర్మ, నీలం సంజీవరెడ్డి, బెల్లూరు సుబ్బారావు, మైనేని రామకోటయ్య మున్నగు నాయకులనాహ్వానించారు.

మహాసభల ఏర్పాట్లు చురుకుగా సాగించుటకు ఆహ్వానసంఘం తీవ్రంగా కృషిచేస్తున్నది. పదిహను పదివేలమంది ప్రేక్షకులను సమీకరించుటకు నిశ్చయించుకున్నారు. వివిధ ఉపసంఘాల నియామకం జరిగింది. ప్రముఖులు ఇప్పటికప్పుడే ఒక విరాళం అప్పుచేశారు. కనీసం వెయ్యి రూపాయలైన సభలు జరుపుటకు అవుతుందని, అందుకు అందరూ విరివిగా విరాళాలివ్వాలని విజ్ఞప్తిచేశారు.

నెల్లూరుపట్టణ విద్యార్థికాంగ్రెస్ కార్యవర్గం సమావేశమై, అందరు రాజకీయఖైదీలను వెన్వెంటనే బేషరతుగ విడుదలచేయాలని, స్కూలుఫైనల్ ఇంగ్లీషు పోర్షన్ లోపంతు తగ్గించాలని, కోరుచూ తీర్మానించారు. ప్రకాశంనిధికి రు 116 లు రాష్ట్ర కార్యదర్శికి పంపారు.

క్రొందుకూరు విద్యార్థికాంగ్రెస్ సర్వసభ్య సమావేశం బి.వి. పిచ్చయ్యగారి అధ్యక్షతన జరిగింది. టి. వెంకటేశ్వర్లును అధ్యక్షులుగను, పి. వెంకటేశ్వర్లును కార్యదర్శిగను ఎన్నుకొన్నారు.

బుచ్చిరెడ్డిపాలెం విద్యార్థికాంగ్రెసుకు యస్. సుబ్బరామిరెడ్డిని అధ్యక్షులుగను, యం. శంకరయ్యను కార్యదర్శిగను ఎన్నుకొన్నారు. స్కూలుఫైనల్‌క్లాసు పాఠములు తగ్గించాలని కోరుచూ తీర్మానించారు.

నెల్లూరులో ఫిలిములు తగలబడుట.

లక్షా యిరవైవేలు నష్టం

6-9-45 తేది రాత్రి 9 గంటలకు నెల్లూరు కొత్త హాయి థ్రాప్రయిటరు ఆహమ్మద్‌ఖాన్ యింట్లో కారాకాంకం, వత్తి, పేకార్, రక్త మార్కం లేయు మున్నగు పిలిం కాపీలు కాలిపోయినవట. ఫైర్ యింజన్‌వచ్చి ప్రయోజనంలేకపోయినది. నష్టం సుమారు 1 లక్ష 20 వేలుంటుంది. ఎవరో థ్రోహులు తమిలిములున్న ఇంటికి వెనుకప్రక్క కిటికీకొట్టి పెట్రోలుపోసి తగులబెట్టివుంటారని తెలుస్తుంది. ఇంకా వివరాలు సమగ్రంగా తెలియలేదు.

—మా.వి.

నోట్ల కేసు

ఈనెల 3 తేదివరకు 31 గురు సాక్ష్యాలను విచారించారు. ఈ 1 వ తేదిన 18 వ ముద్దాయి జంపని ఆదినారాయణ కాలంచేశాడు. మిగతాముద్దాయిలమీద కేసు నడుస్తున్నది.

గతవారం విచారించిన వారినిగాక, ఈవారంలో (28 తేది మొదలు 3 తేది) ఆదిగల నారాయణ స్వామి, ఆదిగల సుబ్బరామయ్య, సీంగుప్ప వెంకట సుబ్బయ్య, రాతి పంటనాయుడు, రావర్ల చలమయ్య నాయుడు, పల్లంరెడ్డి సుబ్బారామరెడ్డి, కర్రేటి బల రామిరెడ్డి, సార్జంట్ మేజర్ లయాక్స్, వి. వెంక టేశ్వర్లు, డి. సూర్యనారాయణమూర్తి, గోవిందనా యర్, రామనాయర్, వీరెళ్ళ సుబ్బరాయుడు, గట్టువల్లి వెంకటసుబ్బయ్య, చంద్రనాయుడుగారలను ప్రాసిక్యూషన్ సాక్షులుగా విచారించారు.

3 తేదినుండి ఇవతలకురిగిన విచారణ వచ్చేవారం.

—మా. వి.

నెల్లూరుమున్సిపల్టు

(2-వ పేజీ కొనప)

వెల్లంకి వెంకటప్పయ్య విద్యాపేతన వ్యాయామ పోటీలకు దరఖాస్తులు 10 తేది వరకు పొడిగించబడినది.

* * *

విశ్వబ్రహ్మణ విద్యానిధికి (పేద విద్యార్థులకు సహాయం) దాతలు విరాళములిచ్చి కోరుతూంది. పుత్రేటి సుబ్రహ్మణ్యాచార్యులుగారి వినతి.

* * *

2 తేది వర్తక గుమాస్తాల బహిరంగసభ జరిగింది దర్శి గురుస్వామిశెట్టిగారి యాజమాన్యవ. పాటూరు సుబ్బరామయ్య, పైడా సుబ్బరామయ్య విన్సా కృష్ణరావుగార్లుపన్యసించిరి.

* * *

యస్.యస్.యల్.సి. పాఠములు తగ్గించాలని, డిపెన్సన్‌విధానం ఏర్పాటుచేయాలని శ్రీ చుండి జగన్నాథంగారి అధ్యక్షతన 4 తేది తిరుపతి సత్రం వద్ద జరిపిన విద్యార్థి కాంగ్రెస్ బహిరంగసభలో తీర్మానించబడెను. నెల్లూరు శ్రీ రామమూర్తి, టి. శ్రీనివాసమూర్తి, టి.వి సుబ్రహ్మణ్యంగారలు విద్యార్థుల సమస్యలమీద ఉపన్యసించినమీదట శ్రీరామచంద్రుని వెంకటపుగారు జాతీయాంతర్జాతీయ రాజకీయములు సింహావలోకించిరి. కార్యదర్శి యస్.వి. రమణారెడ్డి వందన సమర్పణతో సభ ముగిసెను.

బజారు ధరలు

మొంగొయిపుడి	147	0	0
రాగులు	135	0	0
సజ్జలు	215	0	0
పెసలు ..	17	8	0
కందులు ..	18	0	0
బొబ్బెర్లు	200	0	0
చేతిమిరపకాయలు వీశ 1 కి	1	12	0
బంగారం సవర 1 కి (మద్రాసుధర)	49-0-0		
వెండి తులం 1-కి ..	1-4-0		

జపాగతి : ఆసియా భవిష్యత్తు.

సశేషం వచ్చేవారం.

వెంకటగిరి చిఱుతపులులు

తీర్థంపాడు.

సర్కాబత్తుల కోడెదూడను గత 18 తేది పగలు ఒకేదారి కంచెలో చిఱుతపులి చంపినది.

అముదూరు.

కోట్ల సుబ్బయ్యనాయుడుగారి బర్రెపట్టను. కొలిచెరువువద్ద ఆగస్టు 18 తేది చిఱుతపులిచంపినది.

ఓ. వి.

కావలి డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

అసలు నె. 321/1942 E. P. 187/44.

వాది: కలికి రామిరెడ్డి సాకిన లేగుంటపాడు

ప్రతివాదులు: 1. నాగిరెడ్డి రమణారెడ్డి 2. నాగిరెడ్డి ఎంరామిరెడ్డి 3. నాగిరెడ్డి రాజగోపాలరెడ్డి. మైనరు గార్డియనుఅక్క చెర్లో మీనమ్మ సాకిన లేగుంటపాడు.

ఈక్రిందిపట్టి దావాలో ప్రతివాదులకాయిరు స్థిరాస్తిని 13-9-1945 ది కావలి కోర్టుయొనుట యేర్పాటుచేయబడును.

ఆస్తి వివరం

నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టుయిలాకా కోవూరు సబ్‌రిజిస్ట్రారులోచేరిన లేగుంటపాడు గ్రామంలో నెం. 98 పట్టా కోతుమాగాణి సర్వే నె. 318 ఉయ 5-84 ట్లులో నాగిరెడ్డి పెదశంకరారెడ్డికి విక్రయించిన య 2-0 లు నాగిరెడ్డి వెంకటసుబ్బమ్మకు విక్రయించిన య 0-37 ట్లుపోను మిగిలిన య 2-87 ట్లుకు హద్దులు తూర్పు దువ్వూరు కోటమ్మభూమి, దక్షిణం చెర్లో మీనమ్మభూమి కొంతవరకు నాగిరెడ్డి చినశంకరారెడ్డిభూమి కొంతవరకు. పడమర సన్నాయి పావరు మాన్యం. వుత్తరం నాగిరెడ్డి వెంకటసుబ్బమ్మ భూమి కొంతవరకు కొల్లకుదురు వెంకటసుబ్బారెడ్డి భూమి కొంతవరకు. ఈహద్దులోని య 2-87 ట్లు కిస్తు 21 రూ॥ గంభూమిసర్కారుపాట రు. 2000.

యం. వెంకటనారాయణ, వాదిప్లీడరు.

8—9—45 శనివారంమొదలు

శ్రీ వినాయకసినిమాలో

మెహబూబ్ ప్రొడక్షన్సువారి గొప్పహిందీచిత్రం

తక్‌దీర్

తారాగణం:- మోతీలాల్ - నర్గీస్ - చార్లి చంద్రమోహన్.

10-9-45 సోమవారము వినాయకచవితి పండుగకుగాను ఆటలు వేయబడును.

తరువాతపిరియ: జంగిల్ బాయ్ (Jungle-Boy) అను గొప్ప ఇంగ్లీషు చిత్రము.

మంచియిల్లు అమ్మకం

నెల్లూరు పొగతోటలో కొత్తవర్తకుల్లో కట్టినది.

20 అంకణాల మిద్దె

150 అంకణాల ఖాళీస్థలం

మంచిపిల్ల

శుభ్రమైన గాలి

బయిటలో అన్నిటికి సమీపము

వివరాలకు: అక్కిన వెంకయ్య & సన్సు, ట్రంకురోడ్డు - నెల్లూరు.

దార్ఢ్యము, శక్తి, ఉత్సాహములకు

అంతకనిగ్రహ మాత్రలు

సాటిలేని టానిక్ 32 మాత్రల సీసా రు. 1-4-0

అంతకనిగ్రహ ఫార్మసీ, 20, ద్రాక్షా—మద్రాసు.

ఏజెంట్లు: రవి ఫార్మసీ, ట్రంకురోడ్డు, నెల్లూరు.



హోల్‌సేల్ జవుళి వ్యాపారం

ట్రంకురోడ్డు, నెల్లూరు.

★

కోమల విలాస్ ప్రక్కన మిద్దెమీద

టి. రాధాకృష్ణయ్య

Under the Distinguished Patronage of

Mrs. & Mr. P. N. Ramaswami, *M. A. I. C. S.*

District & Sessions Judge - Nellore

16-9-45 ఆదివారము

సాయంత్రం 5-30 గంటలకు

నెల్లూరు టవున్ హాలులో

గానసభ



శ్రీమతి టి. కె. యశోదాదేవిగారు (బెజవాడ) గాత్రం

విద్వాన్ సరిదే సుబ్బారావుగారు (లేంగి) వీణ

,, కల్యాణి రామనాథం (మద్రాసు) మృదంగం

రేట్లు పన్నుతోసహా:— రు. 5-8-0, 4-2-0, 2-6-0, 1-0-0.

మాన్యాలు ఛామన్, ఆర్గనైజరు

షరా:— 9, 10 తేదులలో హాలుపర్చు ఉ॥ 9 నుండి సా॥ 6 వరకు టిక్కెట్లమ్మబడును.

పల్లెటూళ్లు

దుండిగం

గత 24 తేది 3 కొట్టములు, 3 యిళ్లు వరకు కాలిపోయాయి. పునర్నిర్మాణముకుగాను సర్కార్ స్థలంలోని కాటిచెట్లు కాసిల్దార్ దానంచేయాలని మనవి. —అగ్నిబాధితులు.

పొదిలి

కోట వక్క వంగయ్యశాస్త్రి (కవి)గారి సన్మానం 28 తేది జరిగింది. రు 116 లు సమర్పించబడింది. సన్మానసభకు యస్. వెంకయ్య గారధ్యక్షత వహించారు.

కందుకూరు

కోఆపరేటివ్ స్టోర్సులో అయ్యవార్లకు అధికారం రావటంవల్ల బళ్లో చదువులు కుంటుపడతాయి సుమా! తిల్లాబోర్డు ప్రెసిడెంటు కీవ్ని ఆపుచేస్తారా?

బజార్లో అమ్మే పాలవాళ్లను, మజ్జిగవాళ్లనే పట్టుకుంటూ కాఫీహోటళ్లలో నగానికిముంచి నీళ్లకలిపిన పాలువాడుతున్నా హెల్త్ డిపార్టుమెంటు లోక్యం కల్గించుకోకపోవటం బాగుందంటారు?

చినచెరుకూరు

హరిజన, యానాది, ఎరుకల, ఇత్యాదివెనుకబడ్డ జాతుల పేద బాలబాలికలకు హాస్టల్‌నిమిత్తం వేమారెడ్డి రామారాఘవరెడ్డిగారి తల్లి 5 ఎకరాల భూమి 1116 రూపాయల రొక్కం దానంచేసింది. 26 తేది ప్రకాశంపంతులు యీ హాస్టల ప్రవేశోత్సవం చేశారు. పల్లెల్లో ప్రాథమిక విద్యార్థులకిది యెంతయేని ఉపయోగపడగలదు.

వెంకటగిరి హోటలు

పాతకోటలో గణలక్ష్మి విలాస్ కాఫీహోటలును భోజనహోటలుగ నైతము మార్చిరి. యిది నైవుల కెంతయో ఉపయోగకారి. —కే. వి.

వైద్యం

స్వస్థవృత్తము

పులుగుండ్ల నరసింహశాస్త్రిగారు.

ఆయుర్వేదాచార్య.

సీ॥ మలమూత్రంబుల, నియత
స్థలములలో విడువవలయు, దప్పినచో, గ
కృలమై గృహంబు, మన కి.
వ్వరి యవ్వరి వారలకును బాధాకరమౌ,

గీ॥ భోజనాగారములకు, బావులకు, బాట
కాలవలకు, ఏటిగడులకు, జాల దూర
మగువిధంబున, గన్నములు మరియుంచ
వలయు వింటింటనొక మైన, బట్టముల.

గీ॥ రక్షణముల వెంటదిబ్బల, కాలహరణ
మింతయైననుగాకుండ, సంతతంబు
శుభ్రపరుపంగవలయు, సత్శుభ్రమైన
భవనమొకరున్న, నగరసౌభాగ్యమతగు.

దర్శి వార్తలు

దర్శి వర్తకులు బియ్యం, పత్తిలు గుంటూరు జిల్లాకు ఎగుమతిచేస్తుంటే ఆర్. ఐ. శ్రీరాములుగారు పట్టుకోబోగా పిల్లకాయ అని పురాయించి పోయారని వాండ్లపై కేసు దాఖలైనది.

*

దర్శి కోఆపరేటివు స్టోర్సులో అన్నిసరుకులు లేవని, స్టోరు టైంకు అసలే తెరవరని కంప్లెయింట్.

*

దర్శి తాలూకాకు అలాటుచేసిన యినుము కోటా కావలినుండి రైల్వేసప్లయి లేదని కావలిలోవున్నది. ఎప్పుడో అవసరమున్న వేసవకాలసింది వంటలం దస్తావు వానలలో దిగినాయి!

వెంకటగిరి కేసులు

తూతలూరుచెరువులో 9 మంది రేపటుపల్లివారనే కేసు 25 తేది త్రోసివేయబడింది.

అత్తూరుపాడు రాజాగారిలరవిలో మాటుపడిన రైతులు ముగ్గురు కష్టైలు కొట్టారన్న కేసులో ఒక్కరికిమాత్రమే 24 తేది 3 మాసాలశిక్ష విధింపబడ్డది. 25 తేది గూడూరు జాయింటు మేజస్ట్రేటు వద్ద బెయిల్. 26 తేది విచారణ.31 తేది అప్పీలు శిక్ష త్రోసివేయబడింది.

పలుగోడు మేకలకేసు 31 తేది త్రోసివేయబడింది.

పలుగోడు దేవళంకేసు; కోర్టు మార్చుకోవలెనని జమీందారుపక్షాన స్టే పిటీషను పెట్టినందున 12.9.45 కు వాయిదా.

పారపోలుగుంటబండిలోని కేసు ప్రాసిక్యూషను సాక్ష్యం విచారణ పూర్తయింది. 29 తేది విచారించి స్థలం తనిఖీలేని తప్పుడుకేసు అని కొట్టివేస్తూ కేసు పెట్టిన డిప్యూటీరేంజరును మందలించిరి.

పైఅన్ని కేసులలోను రైతులపక్షమున కె.యల్. నారాయణరావుగారు వకీలుగా పనిచేస్తున్నారు.

పలుగోడు రైతులపై కొత్తగా కష్టైలకేసు పెట్టినట్లు తెలుస్తున్నది. (మా. వి.)

కావలి డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

O. S. 65 of 1945.

కొడికేటి యానాదిరెడ్డి — వాది.

మామిడేల వరదయ్య — ప్రతివాది.

యీవ్యాజ్యము వాది దావా షెడ్యూలు దాఖలా భూమికి విక్రయపత్రం వ్రాయించి యిప్పించమని దావాచేసియున్నారు. ప్రతివాదికి నోటీసునిమిత్తం తే 20-9-45 వాయిదా వేయబడివున్నది. గనుక ఆరోజు ఆక్షేపణ లున్నయెడల పగలు 11 గంటలకు ఈకోర్టులో హాజరైయి తెలుపుకోవలెను,

దేశభట్ల నారాయణమూర్తి.
వాది ప్లీడరు.

నెల్లూరు జిల్లాకోర్టులో

O. P. 71/45

పిటీషనర్లు: 1. గాదపల్లి సీతామహాలక్ష్మి వగైరాలు

చనిపోయిన దుర్గా రుక్మిణమ్మ కావూరు తాలూకా కలవల్లో ఎం. యస్. ఎం. రైల్వే యంప్లాయీ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ నందు 10—1—45 తేదిన దుర్గా రుక్మిణమ్మచేసిన డిప్పాజిటు మొత్తం వడ్డీతో సహా రు 2064—2—8 లు పిటీషనరు తీసికొనుటకు సక్సెషను సర్టిఫికేటు యిప్పించవలసినదిగా పిటీషనర్లు యీనెంబరున పిటీషను దాఖలుచేసుకొని వున్నారు. గనుక అందువిషయమై ఎవరికైన ఆక్షేపణవున్నయెడల 15.9.45 తేదికి పైకోర్టులో తెలుపుకోవలెను.

నెల్లూరు 31—8—45 — కోట శ్రీనివాసరావు, పిటీషనరు ప్లీడరు.

కావలి డి. ము. కోర్టులో

స్మాలు 247/45

వాదిగారు: చిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామివారి దేవస్థానం మేనేజింగ్ ట్రస్టీ బురమగుంట వీరరాఘవయ్య

ప్రతివాది: వాకా రామిరెడ్డి

యీనెంబరున వాది దావా షెడ్యూలు ప్రకారం రావలసిన రు 132—8—0 లు వడ్డీతోటి సీవల్ రాబట్టుకొనుటకుగాను మీపైన దావా తెచ్చినారు. మీకుగల ఆక్షేపణను 14—9—45 తేది పగలు 10 గంటలకు కోర్టులో తెల్పుకోవలసినది.

కావలి 4—9—45 — డి. రంగయ్య బి. ఏ., వాది ప్లీడరు.

నెల్లూరు జిల్లాకోర్టులో

As.No. 311 of 1944.

అప్పెలెంటు: బొమ్మిశెట్టి వెంకటసుబ్బయ్య.

రెస్పాండెంట్లు: 1. అదారం లక్ష్మమ్మ వగైరా.

ఈనెంబరున అప్పిలెంటుతర్వున దాఖలుకాబడిన అపీలుమీద రెస్పాండెంట్లకు నోటీసు జారిచేయుట్కు వాయిదావేసుచూ 1 వ రెస్పాండెంటుకు మాత్రము అపీలునోటీసు జారీకానందున సదరు రెస్పాండెంటుకు అపీలునోటీసుకు 10-9-45 తేదికి వాయిదా వేసియున్నారు. సదరు తేదినాడు పగలు 10 గంటలకు పైకోర్టువారియెదుట హాజరై ఆక్షేపణవున్న తెలుపుకోవలసినది.

కె. శ్రీనివాసమూర్తి, వాదిప్లీడరు.

రెడ్డిజనసంఘ రజతోత్సవం - మహాసభ

నెల్లూరులో

సెప్టెంబరు 9, 10 తేదులు

రజతోత్సవ అధ్వర్యం : మునగాల సంస్థానాధిపతులు
మహాసభాధ్యక్షత : శ్రీ గద్వాల మహారాణిగారు
ప్రారంభకులు : డా. సర్. కట్టమంచి రామలింగారెడ్డిగారు

—: కార్యక్రమము :—

9-9-45 ఆదివారం సా॥ 4 గంటలకు రజతోత్సవము
10-9-45 సోమవారం ఉదయం 8 గంటలకు మహాసభ

అందరూ ఆహ్వానసంఘ సభ్యులు గండని ప్రార్థన.

నెల్లూరు జిల్లావారుమాత్రం ఆహ్వానసంఘ సభ్యులుగా నుండవచ్చు. ఆహ్వానసంఘ సభ్యత్వరుసుము రు. 15—0—0 లు.

ఆహ్వానసంఘ సభ్యులుకాని నెల్లూరుజిల్లాలోనివారికి యితర జిల్లాలవారికి ప్రతినిధి రుసుము రు. 3—0—0 లు

ప్రేక్షకులకు రెడ్డి విద్యార్థులకు రుసుములేదు. వారు వాలంటీరు కాప్టెనగు డా॥ యం. వి. కృష్ణారెడ్డి, వైస్‌ప్రెసిడెంటగు ఎ. సంజీవిరెడ్డిగార్లవద్ద ప్యాసులు పొందవచ్చును.

మదరాసు రెడ్డి జనసంఘ యావజ్జీవసభ్యత్వరుసుము కనీసము రు. 100—0—0.

ఆహ్వానకమిటి సంఘసభ్యులు

బెజవాడ రామచంద్రారెడ్డి, సి. వి. ఇ.
రావుసాహెబు అత్తివరపు వెంకటరామరెడ్డి
రావుసాహెబు సానికొమ్ము మాలకొండారెడ్డి
రావుబహాదూర్ పొణకా గోవిందురెడ్డి
రేబాలపట్టాభిరామరెడ్డి
రేబాల లక్ష్మీనరసారెడ్డి
రేబాల దశరథరామరెడ్డి
పొన్నలూరు వీరరాఘవరెడ్డి
ఆనం చెంచుసుబ్బారెడ్డి
మరుపూరు కోదండరామరెడ్డి
పెళ్లకూరు చంద్రశేఖరరెడ్డి

అధ్యక్షులు:
తిక్కవరపు రామిరెడ్డి

కార్యదర్శి:
వేనకూరు ఆదిశేషారెడ్డి

Printer, Publisher & Editor: N. V. Rama Naidu, The Zamin Ryot Power Press, Danduvari St, Nellore (S.I.)